# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 11, ఏప్రిల్ 2025 16 పేజీలు




## ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



16లో.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

2 లో..



# ఆగం ఆగం గందరగోళం..

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టగా మున్సిపల్ వార్డులు ఆన్లైన్లో తక్కువగా ఉండడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దరఖాస్తుదారులు పాత వార్డుల ప్రకారం దరఖాస్తు చేసుకోవడం కొత్త వార్డుల ప్రకారం దరఖాస్తు లు చేసుకోవడ మా తెలియక తీవ్ర అవస్థలు పడుతున్నారు జగిత్యాల మున్సిపాలిటీలో 48 వార్డులు ఉండగా మీసేవ ఆన్లైన్ సెంటర్లలో 38 వార్డులే చూపెడుతున్నాయి. రాజీవ్ యువ వికాసం పథకానికై ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి వెళుతున్న నిరుద్యోగ యువతీ యువకుల నిరుత్సాహమే ఎదురవుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సౌకర్యార్థం ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు రాక, చేసుకోవడానికి ఎలాంటి పనిలే క ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రవేశ పెట్టింది. అంతేకాకుండా ఆర్థికంగా కుటుంబాలు ఉన్నత స్థితిలో ఉండాలని, నిరుద్యోగులు సంతోషంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకం ప్రారంభించడం జరుగుతుందని అన్న విషయం తెలిసింది.

- రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారుల అవస్థలు
- జగిత్యాల మున్సిపాలిటీలో 48 వార్డులు
- ఆన్ లైన్ లో 38 వార్డులు చూపుతున్న వైనం
- ఏ వార్డు నుండి దరఖాస్తు చేసుకోవాలో తెలియని వైనం
- పాత వార్డు నుండా కొత్త వార్డు నుండా దరఖాస్తు చేసుకోవడం
- అయోమయంలో 10 వార్డుల దరఖాస్తుదారులు
- దరఖాస్తుదారులు ఆన్లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్న వైనం
- సర్వర్ డౌన్ తో తెరుచుకోని వెబ్ సైట్
- తాసిల్దార్ కార్యాలయాల చుట్టు తిరుగుతున్న దరఖాస్తుదారులు
- ఈనెల 14 దరఖాస్తుల చివరి తేది
- ఆన్ లైన్ లో48 మున్సిపల్ వార్డులుగా మార్పులు చేయాలని దరఖాస్తుదారులు వేడుకోలు

16 లో..



# ప్రభుత్వం పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం

- సన్నాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం
- పేదలంతా వినియోగించుకోవాలి మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి
- లబ్ధిదారు ఇంట్లో కలెక్టర్, ఎమ్మెల్యే భోజనం

**శంకరపట్నం, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం అమలు చేయడం విప్లవా త్మకమని మానకొండూర్ శాసనసభ్యులు కవ్వం పల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో గురువారం సన్న బియ్యం లబ్దిదారుడు చలిగంటి గణేష్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు..

2 లో..



# జయంతి వేడుకలకు ముస్తాబైన కొండగట్టు అంజన్న ఆలయం

- నేటి నుండి 13 వరకు చిన్న హనుమాన్ జయంతి
- దీక్షల విరమణకు తరలిరానున్న భక్తులు
- జయంతికి ఉత్సవ కమిటీ ఏర్పాటు
- 900 మంది పోలీసులతో భారీ బందోబస్తు

**మల్యాల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో ఈనెల 11 నుండి 13 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబయింది, అంజన్న దీక్షలు చేపట్టిన వేలాదిమంది భక్తులు ఉత్సవాల సందర్భంగా కొండగట్టుకు భారీ ఎత్తున తరలి వస్తుంటారు, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ల ఆధ్వర్యంలో ఇప్పటికే మూడుసార్లు జయంతి ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాలతో పాటు ఆలయంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేందుకు పరిశీలన జరిపి అధికారులు సమన్వయంతో ..



# ఆగం ఆగం గందరగోళం..

మొదటి పేజి తరువాయి..

కాగా నిరుద్యోగ యువతీ యువకులు ఆదాయం ధృవపత్రాలు నివాస ధ్రువపత్రాలు ఈ బి సి ధ్రువపత్రాలు తదితర వాటిని తీసుకొని దరఖాస్తు చేయడానికి మీసేవ ఆన్లైన్ సెంటర్లకు. వెళుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దరఖాస్తుదారులు ఈ పథకం దరఖాస్తు చేసుకోవాలంటే క్యాస్ట్, ఇన్కమ్, సర్టిఫికెట్ ఈ బి సి సర్టిఫికెట్ నివాసా దృవీకరణ పత్రాలు తప్పనిసరి అవసరం పడుతున్నాయి. కాగా అనేకమంది నిరుద్యోగులు ఈనెల 4 వ తేదీన వారి అవసరం ఉన్న ధ్రువపత్రాల కోసం తాసిల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా ఇప్పటికి ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . గడువు ఈనెల 14వ తేదీ వరకే ఉండడం తో సమయం దగ్గర పడుతుందని ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా దరఖాస్తు చేసుకోవడానికి వెళ్లిన దరకస్తు దారులు మీసేవ లో వివరాలు మొత్తం నమోదు చేసిన తర్వాత సబ్మిట్ చేస్తే సబ్మిట్ కావడం లేదు సర్వర్ డౌన్ కావడం వెబ్సైట్ ఓపెన్ అయినా వివరాలు సబ్మిట్ కాకపోవడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా జగిత్యాల మండలంలో గతంలో టి ఆర్ నగర్ ,లింగంపేట గ్రామపంచాయతీ లుగా ఉండదా ఆ రెండు గ్రామాలను జగిత్యాల మున్సిపాలిటీలో విలీనం చేశారు. కాగా ఆ రెండు గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులు మున్సిపల్ వార్డులో దరఖాస్తు చేసుకోవడము గ్రామ పంచాయితీలో దరఖాస్తు చేసుకోవడమా అర్థము కాక తికమక పడుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆన్లైన్లో 48 జగిత్యాల మున్సిపల్ వార్డులు నమోదు చేయాలని లేదా, పాత వార్డుల ప్రకారమే 38 వార్డులలో దరఖాస్తు చేసుకోవడమా విషయం స్పష్టంగా తెలుపాలని, అలాగే టిఆర్ నగర్, లింగంపేటకు చెందిన దరఖాస్తుదారులు మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకోవడమా, రూరాల్ దరఖాస్తు లు చేసుకోవడమా పూర్తి సమాచారం తెలిపాలని, అలాగే తాసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్న ఆదాయం, క్యాస్ట్, స్వస్థలం, ఈ బి సి ధ్రుపత్రాలు త్వరగా అందజేయాలని సర్వర్ డౌన్ కాకుండా వెబ్సైట్ పనిచేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

# జయంతి వేడుకలకు ముస్తాబైన కొండగట్టు అంజన్న ఆలయం



మొదటి పేజి తరువాయి..

ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయ తో మూడు రోజులు జరిగే జయంతి కి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ ఎత్తున ఏర్పాట్లు సిద్ధం చేశారు, ఇప్పటికే తెలంగాణ నలుమూలల నుండి వేలాదిగా భక్తులు కొండగట్టుకు చేరుకొని స్వామివారి సన్నిధిలో దీక్షలు విరమణ చేపడుతుండగా, జయంతికి హనుమాన్ దీక్ష స్వాము లతోపాటు సాధారణ భక్తులు సుమారు 2 లక్షల పైగానే వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు, 11,21,41 రోజుల దీక్షలు చేపట్టిన భక్తులు తమ మాల విరమణ కొండగట్టు అంజన్న సన్నిధిలో చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది,, ఇందుకోసం తెలంగాణ తోపాటు పక్క రాష్ట్రాలైన చత్తీస్గడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు తమ దీక్షలను కొండగట్టులో విరమించేందుకు తరలి రానున్నారు, ఇదిలా ఉండగా, జయంతి ఏర్పట్లలో భాగంగా దొంగల మర్రి, దిగువ స్టేజీ , వై జంక్షన్ ల వద్ద స్వాగత తోరణాలను, ఘాట్ రోడ్డు మార్గంలో భక్తులకు అందుబాటులో చలివేంద్రాలు, బొజ్జ పోతున్న ఆలయం వద్ద వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు, అంతే కాకుండా ఆలయంలో ఇప్పుడున్న కెమెరాలకు అదనంగా 68 చోట్ల సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ తోపాటు అవుట్ పోస్ట్ వద్ద నిఘా తో పాటు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేశారు, దీక్ష ల విరమణకు వచ్చే స్వాముల తో పాటు సాధారణ భక్తుల రద్దీ కూడా విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున సాధారణ భక్తులకు నేరుగా దర్శనానికి ప్రత్యేకించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూడా ఏర్పాటు చేశారు, ఆలయ పరిసరాలలో చలువ పందులను ఏర్పాటుతోపాటు,, భక్తులకు అత్యవసర సేవలందించేందుకు వైద్య సిబ్బంది తో శిబిరాలను ఏర్పాటు చేశారు, దీక్ష స్వాముల కు మాల విరమణ కేంద్రం, స్వామివారి దర్శనం, తలనీలాలు , లడ్డు ప్రసాదాల కౌంటర్లకు ప్రత్యేకించి క్యూ లైన్లు,భారీ కేట్లను ఏర్పాటు చేశారు, కాగా జయంతి సందర్భంగా మూడు లక్షల లడ్డూలను సిద్ధం చేశారు,

**ఆలయంలో 13 వరకు ఆర్థిత సేవలు నిలిపివేత..**

జయంతి మూలంగా కొండగట్టు అంజన్న ఆలయంలో ఈనెల 11 నుండి 13 వరకు వివిధ ఆర్జిత సేవలను నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు, తిరిగి ఈనెల 14 నుండి యధావిధిగా ఆలయంలో భక్తులకు ఆర్జిత సేవలు కొనసాగుతాయని తెలిపారు

**12 మందితోఉత్సవ కమిటీ ఏర్పాటు..**



జయంతి ఉత్సవాల కు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగాకుండా, ఉత్సవాలను విజయవంతం చేసేందుకు గాను 12 మంది సభ్యుల తో కూడిన ఉత్సవ కమిటీని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు దేవదాయ కమిషనర్ ఉత్సవ కమిటీ నియామకం చేశారు, ఇదిలా ఉండగా హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణకు ఈసారి హైదరాబాద్ ఎండోమెంట్ సహాయ కమిషనర్ శ్రీనివాసరావుని ప్రత్యేక అధికారిగా కూడా నియమించారు,

**900 మంది పోలీసులతో భారీ బందోబస్తు..**

జయంతి ఉత్సవాలకు ఈసారి గతంలో లేని విధంగా భారీ సంఖ్యలో 900 మంది పోలీసులతో బందో బస్తు ఏర్పాట్లను చేశారు, ఈ నెలకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో ఐదుగురు డిఎస్పీలు 19 మంది సీఐలు ,56 మంది ఎస్ఐలు తోపాటు 900 మంది పోలీసు బలగాలను వినియోగిస్తున్నారు,

# అభివృద్ధి ప్రజాస్వామ్యంలో పౌర హక్కు

అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ముసుకు వేసుకోవడం ఎందుకు

10 ఏళ్లుగా నేనే ఎమ్మెల్యే నంటూ చెప్పుకున్నావు

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ని అభివృద్ధి చూపించు

నా సవాల్ కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సిద్ధమా

కాంగ్రెస్ ఆ ఇంటి పార్టీ అనడం ఎమ్మెల్యే సంజయ్ కుమార్కు సరికాదు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

అభివృద్ధి ప్రజా స్వామ్యంలో పౌరహక్కని, అభివృద్ధి పోరుతో కాంగ్రెస్ ముసుకు వేసుకొని అందరినీ మోసం చేయడం ఎందుకని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మాజీమంత్రి జీవన్ రెడ్డి మండిపడ్డాడుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో గురువారం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూఅఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ గాదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన గాంధీరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విధానాలను సమాజానికి తెలిపేందుకు బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమం చేపట్టినం.కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిబంధనల నైతిక విలువలు కాపడమే కోసం ముందుకు రావాలి.రాజ్యాంగ నైతిక విలువల గురించి నేను మాట్లాడితే ఎమ్మెల్యే సంజయ్ ఉలిక్కి పడడం ఎందుకు అన్నారుమా తాతల..తండ్రుల కెళ్ళి కాంగ్రెస్ పార్టీ మాదే అనడం సరి కాదన్నారుమీకు అనుకూలంగా అవకాశం వస్తే కాంగ్రెస్ పార్టీ..అనుకూలంగా రాకపోతే తిరుగుబాటు ఇదేనా మీ సిద్ధాంతం అని పేర్కొన్నారుఅప్పుడున్న పరిస్థితులలో 1962 లో డి హనుమంత రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టికెట్ రాని ధర్మారావు ఇండిపెండెంట్గా పోటీ చేసినాడు1972 లో బలహీన వర్గాలకు చెందిన బి రాములు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే ఓడగొట్టినారుభూస్వాములు,పెట్టుబడి వర్గాలు ఒక్కటయ్యి జె దామోదర రావు బలపరచి, రాములు ను ఓడించాయి.చొక్కరావు కాంగ్రెస్ పార్టీ నీ వీడి కరీంనగర్ నుండి జనతా పార్టీ నుండి పోటీ చేశారు అని పేర్కొన్నారుమీకు అవకాశం వస్తే కాంగ్రెస్ పార్టీ..లేకపోతే ఏ రాజకీయ పార్టీ అవకాశం వస్తే.. అదేనా మీ పార్టీ ఇది మీ వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారుదేశంలో ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేసిన.అంజయ్య గొప్ప ప్రజాస్వామ్య వాది.రాజకీయాలకు పంచాయతీ సమితి ఎన్నికలను ప్రత్యక్షంగా నిర్వహించడంతో నా లాంటి వారికి పోటీ చేసే అవకాశం వచ్చింది అన్నారుసమితి అధ్యక్షుడిగా విజయం సాధించిన ప్రజా సేవా చేయడానికి అవకాశం దొరికిందనిపేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు..బండ శంకర్, గౌజంగి నందయ్య గుంటి జగదీశ్వర్ రాధా కిషన్ ధర రమేష్ బాబు పుప్పాల అశోక్ జితేందర్ యాదవ్ , రఘువీర్ గౌడ్ మహిపాల్, గుండా మధు తదితరు పాల్గొన్నారు



# పోషక పదార్థాలు లోపిస్తే అనారోగ్యం సిద్ధిస్తుంది

మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన



**చొప్పదండి ప్రభాతవార్త:**

గర్భిణీ స్త్రీలు కిశోర బాలికలు తీసుకొని ఆహారంలో పోషక లోపాలు సంభవిస్తే అనారోగ్యం సిద్ధిస్తుందని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన ఐసిడిఎస్ గంగాధర ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగర రాణి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు కిషోర్ బాలికలకు హెచ్.బి పరీక్షలు నిర్వహించి న నంతరం వారికి అవగాహన కల్పించారు పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు గర్భిణీ స్త్రీలు వైద్యులు సూచించిన సూచనలు తప్పక పాటించాలని కోరారు కిషోర్ బాలికలు తప్పకుండా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సేవించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సి హెచ్ ఓ వెంకటస్వామి ఐసిడిఎస్ సూపర్వైజర్ శశి కిరణ్ మై ఏఎన్ఎం నల్లల పుష్పలత ఐ సి పి సి కవిత పలువురు అంగన్వాడి ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు పోషణ అభియాన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

ఎన్నారై అడ్వయిజరీ కమిటీ నియామకం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు... గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం జి.ఓ. విడుదల చేశారు. రెండేళ్ల కాలపరిమితి గల ఈ కమిటీ చైర్మన్ గా ఇండియన్ ఫారిన్ సర్వీస్ రిటైర్డ్ అధికారి, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ గా గల్ఫ్ వలసల నిపుణులు మంద భీంరెడ్డి లను నియమించారు. జిఎడి ప్రోటోకాల్, ఎన్నారై విభాగానికి చెందిన జాయింట్ సెక్రెటరీ స్థాయి ఐఏఎస్ అధికారి కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. కమిటీలో గౌరవ సభ్యులుగా మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ లను నియమించారు. గల్ఫ్ వలసలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కలిగిన ప్రవాసీ కార్మిక నాయకులు!! సింగిరెడ్డి నరేష్ రెడ్డి, డా. లిజీ జోసెఫ్, చెన్నమనేని శ్రీనివాస రావు, కొట్టాల సత్యంనారా గౌడ్, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల లను కమిటీ సభ్యులుగా నియమించారు.సీఎం హామీ నేపథ్యంలో. గత సంవత్సరం ఏప్రిల్ 16న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ తాజ్ దక్కన్ లో గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గల్ఫ్ తదితర గమ్యస్థాన దేశాలలోని అల్పాదాయ తెలంగాణ వలస కార్మికులకు ఆయా దేశాలలో లభిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. దేశంలోని కేరళ, పంజాబ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో గల్ఫ్ కార్మికులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలను ఈ కమిటీ అధ్యయనం చేస్తుంది. ప్రవాసీ కార్మికుల సమస్యలను అర్థం చేసుకోవడానికి, పరిష్కారాలను కనుగొనడానికి ఈ కమిటీ గల్ఫ్ దేశాలను కూడా సందర్శిస్తుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా... సమగ్ర ప్రవాస భారతీయుల విధానం (ఎన్నారై పాలసీ) రూపకల్పన తో పాటు, తెలంగాణ గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు (గల్ఫ్ తదితర దేశాల్లోని తెలంగాణ ప్రవాసీ కార్మికుల సంక్షేమ బోర్డు) ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

# జగిత్యాల లో స్లాట్ బుకింగ్ పద్ధతి ద్వారా మొదటి రిజిస్ట్రేషన్

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త :**

జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో నిన్నటి నుండి నూతనంగా ప్రారంభమైన స్లాట్ బుకింగ్ పద్ధతి ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ లో భాగంగా కుందన్ అపార్ట్మెంట్ లోని ఫ్లాట్ మొట్టమొదటి స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ అయ్యింది., నూతన విధానం లో టైం స్లాట్ బుక్ చేసుకున్న అరగంట లోపే మొత్తం రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగి విజయంవంతంగా డాక్యుమెంట్ అందించటం జరిగిందని జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ శ్రీమతి సుజాత తెలిపారు.



# కోల్వాయి రామలోరి జాతరకు పోటెత్తిన భక్తజనం

-కన్నుల పండుగగా శ్రీ సీతారాముల రథోత్సవం..
-రథంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సీతారామ చంద్ర స్వామి శ్రీరాముని నామస్మరణతో మార్మోగిన జాతర ప్రాంగణం.. రథోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా హనుమాన్ దీక్షపరుల నృత్యం

**బీర్‌పూర్-ప్రభాతవార్త:**
జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోల్వాయి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ సీతారాములని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుండి అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండి సీతారాముల దర్శనార్థం వచ్చే భక్తులు మొక్కులు చెల్లిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వేళలో సీతారాముల రథోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి సన్నాయి వాయిద్యాలు నడుమ డప్పుల చెప్పుల నడుమ డీజే సౌండ్ లో హనుమాన్ స్వాముల దీక్ష పరుల





నృత్యాల నడుమ సీతారాములను తీసుకొని వచ్చి రథంపై ఉంచి వేద పండితులు మంత్రోత్సవాల నడుమ, రథోత్సవ ప్రారంభం వేల యజ్ఞ యాగాదులతో స్వామివార్లను గ్రామస్తులతోపాటు ,చుట్టుపక్కల మండలాల ప్రజలు,జిల్లా నలుదిక్కుల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి మొక్కలు చెల్లించుకున్నారు. రథయాత్ర ఆధ్యాంతం సీతారామ స్వామి భక్తులు, హనుమాన్ దీక్షపరుల మధ్య శ్రీరాముని నామస్మరణతో జైశ్రీరామ్ జైశ్రీరామ్ నామస్మ రణలతో ఆలయ ప్రాంగణం పరిసరాలు మారుమోగాయి. రథోత్సవం సందర్భంగా స్వామివారి రథం ను రంగురంగుల పూలతో అలంకరించి డప్పు చప్పుళ్ల నడుమ కోలహాల మధ్య హనుమాన్ దీక్షపరుల అందమైన నృత్యాలతో రథోత్సవం వేడుకలను ఆలయ అర్చకులు లవకుమారాచార్యులు ,కుశకుమార ఆచార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవంలో ప్రధాన ఆకర్షణగా హనుమాన్ దీక్షపరుల నృత్యం జాతరకు విచ్చేసిన భక్తులకు కనులవిందు కలిగించాయి. జాతరకు విచ్చేసిన టువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ బేర అశోక్ ,సత్తన్న మరియు కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో ఏర్పాటులను పర్యవేక్షి ంచారు. గ్రామంలోని అక్షర హై స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు మజ్జిగ వితరణ మరియు ఉచిత మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. బీర్పూర్ పోలీసుల ఆధ్వర్యంలో శ ా ం తి బ . ్ ( ద ్ త ్ ల న ్ ు పర్యవేక్షి ంచారు.అంగరంగ వైభవంగా జరిగిన రథోత్సవం కార్యక్రమంలో మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరువైన కరువు పని

**- మండల కేంద్రంలో కూలీలకు ఉపాధి లేదా ?**

కొనరావుపేట, ప్రభాతవార్త.



గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు పని కల్పించేందుకు ప్రభుత్వం మహాత్మ గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేసింది. కొనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. కానీ మండల కేంద్రంలో గత నాలుగు నెలల నుంచి ఉపాధి హామీ పనులు నిర్వహించడం లేదు. దీని కారణంగా ఉపాధి లేక కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై ఎన్నో మార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని కూలీలు తెలిపారు. గత నాలుగు నెలల నుంచి పని కల్పించమని అధికారుల చుట్టూ తిరిగామని, గత వారం రోజుల క్రితం ఒక్క రోజు పని చేసి మళ్లీ బంద్ చేశారని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే అధికారులు నామమాత్రంగా పని చేయిస్తున్నారని, గ్రామంలో కొందరు నిరుపేదలు ఉపాధి హామీ పనికి వెళ్లి వచ్చే డబ్బులతోనే కుటుంబాన్ని పోషించుకునే వారు ఉన్నారని, ఈ క్రమంలో పని చేద్దామంటే బయట కూడా పని లేక ఎంతో మంది పస్తులుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కానీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వెల్లబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ భరోసా పథకం అమలు కావాలంటే ఉపాధి హామీ పనికి వెళ్లాలని, వెళ్తేనే ఈ పథకంకు అర్హులని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ మండల కేంద్రంలో ఉపాధి హామీ పని లేక ఈ పథకానికి తాము నోచుకోలేకపోతున్నామని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకొని మండల కేంద్రంలో ఉపాధి హామీ పని జరిగేలా చూడాలని కూలీలు కోరుతున్నారు.

### ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నాం...

**– కురుకుంట్ల లక్ష్మి నరసవ్వ, ఉపాధి హామీ కూలి, కొనరావుపేట**



ప్రతి సంవత్సరం 120 రోజుల పని దినాల్లో ఉపాధి హామీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే దాన్ని. గత నాలుగు నెలలుగా పని లేక ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే పని కల్పించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు.

# లాడ్జి యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

లాడ్జిల కేంద్రగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:
వేములవాడ పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో వేములవాడ పట్టణ పరిధిలోకి లాడ్జి యజమానులతో సమావేశం నిర్వహించి లాడ్జి లలో ఉండటానికి వచ్చిన వారి భద్రత దృష్ట్యా తీసుకోవాలసిన చర్యలపై దిశ నిర్దేశం చేసిన ఏఎస్పీ ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. లాడ్జిలలో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని,పోలీస్ శాఖ లాడ్జిలలో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు,ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోవాలని,లాడ్జిలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,ఎవరైన కొత్తవారు, అనుమానిత



వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**కథలాపూర్ ( ఏప్రిల్ 10 ప్రభాతవార్త):**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం తీరిశి మండల అధ్యక్షులు మల్యాల మారుతి గావ్ చలో బస్తీ చలో అనే కార్యక్రమానికి చింతకుంట గ్రామానికి వెళ్లి మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ఆ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ద్వార లబ్ది పొందిన లబ్దిదారులను కలిసి మాట్లాడడం జరిగింది అలాగే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులను కలిసి వారి అనుభవాలను తెలుసుకొని మన పార్టీ కేంద్రంలో ,రాష్ట్రంలో ఎదుగుద లను వివరించడం జరిగింది గ్రామ కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తీరిశి జెండా ఎగరవేయాలని దానికి పక్క ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాజేష్,కమలాకర్,మహేష్ నాయకులు శివ,వెంకటేష్,విష్ణు,శ్రీహరి,శ్రీకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

# దేవాలయంలో దొంగలు పడ్డారు

### 10 తులాల వెండి, 15 వేల నగదు

మానకొండూర్, ప్రభాతవార్త :





శ్రీ వరాహ గట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో దొంగలు పడి హుండీని ధ్వంసం చేసి నగదు తో పాటు వెండి ఎత్తుకెళ్లిన సంఘటన మానకొండూరు మండలం అన్నారం గ్రామంలో చోటు చేసుకుంది. గురువారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అన్నారం గ్రామ శివారులో గల శ్రీ వరాహ గట్టు ఆంజనేయ స్వామి ఆలయ పూజారి ప్రతిరోజు లాగే బుధవారం సాయంత్రం దేవాలయానికి తలుపులు మూసి తాళం వేసి వెళ్లిపోయాడు. గురువారం ఉదయం పూజారి ఆలయానికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఆలయం తలుపులు తెరిచి కనిపించడంతోఆలయం లోనికి వెళ్లి చూడగా హుండి పగలగొట్టి ఉండడం కనిపించింది. వెంటనే ఆలయ పూజారి స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. సీఐ లక్షీ ్మనారాయణ, క్లూస్ టీం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. దేవాలయంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ఆలయంలోకి చొరబడి అందులో ఉన్న హుండీలను పగులగొట్టి దాదాపు రూ.15 వేల నగదు 10 తులాల వెండిని దొంగలించకపోయినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే దేవాలయంలో గతంలో కూడా దొంగలు పడి నగదు వెండిని దొంగలు ఎత్తుకెళ్లారని గ్రామస్తులు అంటున్నారు. అన్నారం గ్రామంలో ఇటీవల నాలుగు ఇండ్లలో దొంగల బీభత్సవం సంఘటన మరువక ముందే మళ్లీ దేవాలయంలో దొంగలు పడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. స్థానిక పోలీసులు పల్లెల్లో గస్తీ మరింత చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి

### ఐదుగురి అరెస్ట్

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసులు దాడి చేశారు పేకాట ఆడుతున్న 5గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.10180 రూపాయలు 5 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని జగిత్యాల రూరల్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# గంజాయి అమ్ముతున్న నిందితున్ని పట్టివేత

### 145 గ్రాముల గంజాయి స్వాధీనం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:
జగిత్యాల మండలం రూరల్ టి ఆర్ నగర్ లో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీ చేయగా ఎం డి యాసిర్ అనే వ్యక్తి వద్ద 145 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రూరల్ పోలీసులకు అప్పగించారు రూరల్ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది ఈ తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ రమేష్ కానిస్టేబుల్ వినోద్ కుమార్ రమేష్ పాల్గొన్నారు

# కోనరావుపేట ఆర్ఐగా సంతోష్

కోనరావుపేట, ప్రభాతవార్త:



కోనరావుపేట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్గా సంతోష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఆర్ఐగా పని చేసిన రాజశేఖర్ కలెక్టరేట్ కు బదిలీపై వెళ్లారు. ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సంతోష్ కోనరావుపేటకు బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గురువారం బాధ్యతలు చేపట్టారు.

## వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



వేసవికాలం దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల్లో గల ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలను సంరక్షి ంచాలని హరితహారం లో భాగంగా నాటిన మొక్కలకు నీటిని అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతన్నలందరికీ రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిందని కొంతమందికే రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని, పంటలు కోతకు రావడంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని సూచించారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్య ్యం వహిస్తున్నారని పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ ఫారుఖ్, ఎంపీఓ, ఏపీఎంలతోపాటు వలు శాఖల అధికారులు,కార్యదర్శులు,పాల్గొన్నారు

## జై బాపు.. జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అయిలాపూర్, ధర్మారం గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ ప్రజల తో కలిసి ప్రతిజ్ఞ చేసి నుండి గ్రామ వీధుల్లో పాదయాత్ర చేసి అయిలాపూర్ గ్రామం నుండి ధర్మారం గ్రామం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి స్వాతంత్రం కోసం పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ చరిత్రను నవతరాలకు గుర్తు చేయడానికి జై బాపు కార్యక్రమం చేపట్టిందన్నారు. రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను కూడా ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం విస్మరిస్తుందని మండిపడ్డారు. పేద ప్రజలు అనుభవిస్తున్న ఫలాలన్నీ కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రాసిన రాజ్యాంగం లోనివే అన్నారు. జై భీమ్ జై సంవిధాన్ పేరుతో అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు దోడ రంజిత్ రెడ్డి , పాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు నగునూరి గంగాధర్, ఏలేటి పుల్లారెడ్డి, గడ్డం హన్మక్క, ఏనుగుందుల పద్మ, చింతకుంట సంజీవ్ రెడ్డి, దోద బాపురెడ్డి, శుభాష్ రెడ్డి, కరిపెల్లి అజయ్ రెడ్డి, ముక్కెర రాజేష్, మారంపెల్లి శంకర్, లింగంపెల్లి రాజం, మారంపెల్లి ముత్తయ్య, మారంపెల్లి అంజయ్య, మారంపెల్లి రాములు, కుంటాల ముత్తయ్య, లింగంపెల్లి అంజయ్య, మంచోదు రాజేందర్, వేల్పుల రాజు, వేల్పుల రణధీర్, రసూల్, ఎలైజర్, కుర్మ తిరుపతి పల్లపు అశోక్, తోట్ల మహేష్, అదీబ్, శివ, మధు, ముకేశ్, ఉపేందర్, అశోక్, ఆరిఫ్, కోరుట్ల మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,కాంగ్రెస్ కార్యకర్తలు ,మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## మా భూమి రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

మేడిపల్లి, ప్రభాతవార్త:



ఉమ్మడి మేడిపల్లి దమ్మన్నపేట గ్రామంలో. డా .విశారదన్ మహారాజ్ 1 లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కార్యక్రమ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు.తెలంగాణా బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ కార్యచరణలో భాగంగా అణగారిన వర్గాల ప్రజలైన ఎస్సీ,ఎస్టీ,బీసీల రాజ్యాస్థాపన కై ప్రజా సమస్యలపై పరిష్కారానికై ప్రభుత్వంపై యుద్ధానికి డా.విశారదన్ మహారాజ్ 1 లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కార్యక్రమం ను ఏప్రిల్ 14 న అదిలాబాద్ నుండి ప్రారంభించడానికి సంసిద్ధమైనారన్నారు. ఈ రథయాత్రకు బీసీ,ఎస్సీ,ఎస్టీ పీడిత ప్రజలు పార్టీలకు అతీతంగా అన్ని కుల సంఘాల నుండి అదిలాబాదుకు బయలుదేరి అన్ని విధాలుగా సహకరించి బహుజన రాజ్యం ను సాధించుకుందామని కోటేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీ ్మ నరసయ్య, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అబ్దుల్ హమీద్ లు హాజరై బడిబాట గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్య కోసం అనేక కార్యక్రమాలను చేస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలకు, ప్రైవేట్ పాఠశాలకు తేడాలు వివరించామన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు, వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నామని, స్పోకెన్ ఇంగ్లీష్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, అబాకస్ ద్వారా గణితం నేర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖలీద్, గ్రామ కార్యదర్శి ఇషాక్, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వెంకటేష్, రోజా మేడం, నరేంద్ర, దిలిశి చంద్రశేఖర్,అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో కుంకుమ పూజలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని వేములవాడ రోడ్ ప్రాంతంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ పునఃప్రతిష్టలో భాగంగా అర్చకులు పాలెపు రామ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని భక్తులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణతో పాటు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అలయన్స్ క్లబ్ జిల్లా ఉప గవర్నర్‌గా రాజశేఖర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 271 ఉప గవర్నర్‌గా పట్టణానికి చెందిన కటుకం రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బాలగంగాధర శాస్త్రి తెలిపారు. రాజశేఖర్ ఎన్నిక పట్ల క్లబ్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కటుకం రాజేంద్ర ప్రసాద్, కటుకం సురేందర్, గజానందం, నాగేశ్వరరావు,భరదీప్, ఎల్లారెడ్డి, శంకర్, రాజేశ్వర్‌రెడ్డి,శ్రీహరి,మల్లికార్జున్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రారంభమైన హనుమాన్ జయంతి ఉత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ హనుమాన్ జయంతి ఉత్సవాలు ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు కొనసాగుతుండగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, ధ్వజారోహణ, యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఉద్దండి శ్రీధర్, శ్రీకాంత్ శ్యాంసుందర్, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, భక్తులు గుంటుక జ్ఞానేశ్వర్, రాజయ్య, హరీష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై గర్భిణులకు అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



గర్భిణులకు రక్తహీనత పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి అవగాహనా కల్పించారు. గురు వారం పట్టణంలోని ఝాన్సీ రోడ్డు లోగల అంగన్వాడి సెంటర్ 1 లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలో ఐరన్ లోపం లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి గర్భిణులకు అవగాహన కల్పించారు. జన్మించిన శిశువుకు తల్లిపాలే శ్రీరామరక్ష అని తెలిపారు. పుట్టిన శిశువుకు వెంటనే తల్లిపాలను పట్టించాలని అందువల్ల సంపూర్ణ ఆరోగ్యంగా పెరుగుతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, స్వప్న, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలపై శిక్షణ కార్యక్రమం

కథలాపూర్ ( ఏప్రిల్ 10 ప్రభాతవార్త):



బుధవారం కథలాపూర్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర కమిటీ మెంబర్లకు మరియు బుక్ కీపర్ లకు వివోఏలకు ఏ పిఎం నరహరి శిక్షణ కార్యక్రమ నిర్వహించారు పుస్తక నిర్వహణ టాబ్ డేటా ఎంట్రీ మౌలిక వసతుల కల్పన మరియు అన్ని అంశములపై వివరించారు

# వంద కోట్ల వ్యాపారానికి ఎదగాలి

-బ్యాంకుల అభివృద్ధికి ఖాతాదారులే ముఖ్యం
-దినదిన అభివృద్ధిలో గాయత్రి బ్యాంకు ముందంజ
-జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల గాయత్రి కో అపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఈ ఏడాది వందకోట్ల వ్యాపార టర్నోవర్ కు చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆకాంక్షి ంచారు. గురువారం నాడు గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ సహకార సంవత్స రాన్ని పురస్కరించుకొని వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల కేంద్రంగా ప్రస్థానాన్ని ప్రారంభించిన గాయత్రి కో అపరేటివ్ అర్బన్ బ్యాంకు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించి, కర్ణాటక మహారాష్ట్ర లకు విస్తరించ తలపెట్టడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల కేంద్రంగా గాయత్రి కో అపరేటివ్ అర్బన్ బ్యాంక్ అభివృద్ధి వెనుక బ్యాంకు సీ.ఇ.వో, సిబ్బంది కృషి, పట్టుదల వున్నాయన్నారు. భవిష్యత్తులో గాయత్రి బ్యాంకు మరింత అభివృద్ధిని సాధించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లీడ్ బ్యాంకు మేనేజర్ రాంకుమార్ మాట్లాడుతూ ఖాతాదారుల సమస్యల పరిష్కారంలో గాయత్రి బ్యాంక్ అగ్రస్థానంలో ఉందన్నారు. నిరార్థక ఆస్తుల నిర్వహణలో గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్




పనితీరు అద్భుతం అని ప్రశంసించారు. కార్యక్రమంలో పాల్గొన్న గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి కోపరేటివ్ అభివృద్ధి ప్రస్థానాన్ని వివరించారు. కార్యక్రమంలో గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ జి.ఎం(అడ్మిన్) శ్రీలత, జిల్లా సహకర శాఖాధికారి కార్యాలయం సూపరింటెండెంట్ బి.సుజాత, సహకార శాఖ సిబ్బంది, గాయత్రి బ్యాంకు ఖాతాదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పోషణ పక్షం ఆరోగ్యంపౌష్టికహారంపై అవగహన సిబ్బంది ప్రతిజ్ఞ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం ఐ కే పి కేంద్రంలో గురు వారం రోజున డిపియంలు మార్కెటింగ్ జేడి మల్లేశం ఫైనాన్స్ డిపియం విజయభారతి వి ఓ ఏ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలని అని అప్పుడే వారి కుటుంబం పిల్లలు ఆరోగ్యంగా ఎలా ఉంచాలో తెలిసే అవకాశం ఉంటుందని ముఖ్యంగా ఐకేపీ గ్రామ సంఘాల సభ్యులు వి.ఓ.ఏ. లు మహిళలకు అవగాహన కల్పించాలని గ్రామాల్లో జరిగే పోషణ అభ్యాన్ కార్యక్రమాల్లో అంగన్ వాడి శాఖ వారితో కలిసి పాల్గొనాలని అన్నారు ఈ యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని త్రాగునీరు నీడ అందుబాటులో ముందులు కావాల్సి న ఇన్ప్రా ఉంచాలని కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు అలాగే గత ఆర్థిక సంవత్సరంకి సంబంధించి గ్రామ మండల సమాఖ్యల ఆడిట్ చేయించాలన్నారు ఇట్టి సమావేశం లో ఎపియం వి. గంగాధర్ సి. సి. లు బి. రవీందర్ బి. మరియా జి. శ్రీనివాస్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు సత్తవ్వ కోశాధికారి శ్రీలత మాజీ కార్యదర్శి భారతి లే అన్ని గ్రామాల విఓఏ లు హాజరయ్యారు

## ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తులపై శిక్షణ ప్రారంభం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల మల్యాల, కొడిమ్యాల మండలాలకు చెందిన లబ్ధిదారులకు మూడు రోజులపాటు జరగనున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అదనపు డిఆర్డిఓ, కొడిమ్యాల మండల ప్రత్యేక అధికారి చరణ్ దాస్ లు గురువారం రోజున మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థ ద్వారా మంజూరైన యూనిట్ లబ్ధిదారులు పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకొని వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని అన్నారు. మార్కెటింగ్ సదుపాయాలు, ఇతర లాభాలు, ప్యాకింగ్ ల గూర్చి లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేశం, శ్రీనిధి రీజనల్ మేనేజర్ రామ్ నారాయణ, జిల్లా ఎపిఎం హుస్సేన్, జిల్లా శిక్షణాధికారి రామకృష్ణ, మండల ఇన్చార్జి ఏపిఎం పద్మ, సిసిలు వీరకుమార్, స్వరూప, మంగ, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ గీతాంజలి, మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, అకౌంటెంట్ సుకన్య, ఆపరేటర్ మాధవి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షంలో భాగంగా పరిశుభ్రత పై అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



పోషణ పక్షంలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా శిశువులకు అంటువ్యాధులు సోకకుండా నివారించడానికి శుభ్రంగా చేతులు కడుక్కోవడం పరిశుభ్రత పాటించడంపై తల్లిదండ్రులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశువుల పట్ల పరిశుభ్రత పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నాగేంద్రమ్మ, సంఘశీల, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## జగిత్యాల బస్టాండ్ తనిఖీ చేసిన అధికారులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల బస్టాండ్ ను ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ శుక్రవారం తనిఖీ చేసినారు . వారి వెంట రీజనల్ మేనేజర్ బి రాజు ,డిపో మేనేజర్ కే కల్పన డిపో అధికారులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కల్పన తెలిపారు .ఉదయం 11.00 గంటల నుండి 12.00గంటల వరకు ప్రయాణికులందరూ ఈ అవకాశం ఉపయోగించుకోవలని ఆమె తెలిపార. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959225925

# జగిత్యాల వార్త

## అంగన్వాడి కేంద్రాలలో రక్తహీనత పరిశుభ్రతలపై అవగాహన

- 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకి కంటి పరీక్షలు

రాయికల్ ప్రభాతవార్త:



ఐసిడిఎస్ జగిత్యాల సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో 10 ఏప్రిల్ 2025 గురువారం రోజున రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామం లో ప్రాథమిక పాఠశాల యందు పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహిస్తూ సిడిపిఓ మమత మేడం మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు పిల్లలకు ఎనీమియా గూర్చి మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భవతికి నార్మల్ గా12 గ్రాముల రక్తము ఉండాలని తెలిపినారు. గర్భం దాల్చిన ప్రతి స్త్రీకి రక్తం తక్కువ ఉన్నచో పుట్టబోయే బిడ్డకు బరువు తక్కువ పుట్టడం రక్తహీనతతో ఉండడం చాలా రకాలైన అనారోగ్యకరంగా ఉంటుంది కాబట్టి కచ్చితంగా ప్రతి గర్భిణీ తక్కువ మోతాదులో ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలన్నారు. ఆర్ బి ఎస్ కె ఆరోగ్య బృందం వారి ఆధ్వర్యంలో 120 మంది పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహించినారు మరియు ఇందులో కంటి శుక్లాం కంటి ఉచ్చర్గం మొదలైన కంటి పరీక్షలు మరియు అవసరమైన పిల్లలను తదుపరి చికిత్సల కోసం ఉన్నత ఆరోగ్య కేంద్రానికి పంపించినారు రెండు సంవత్సరాల లోపు పిల్లలను ప్రతినెల బరువులు పొడవులు చేయించుకుని వారి ఎదుగుదల ఉన్న విధానాన్ని తల్లిదండ్రులు గమనించుకుంటూ అంగన్వాడి టీచర్ ద్వారా గృహ సందర్శనలో సలహాలు సంప్రదింపులు ఇస్తున్నారు.ఇందులో భాగంగా గర్భిణీకి సీమంతం ఏడు నెలల పిల్లలకి అన్నప్రాసన నిర్వహించడం జరిగింది ఆర్ బి ఎస్ కె బృందం డాక్టర్ నరేందర్ డాక్టర్ రేవతి ఫార్మాసిటీ గౌతమి సిడిపిఓ మమత సూపర్వైజర్ పద్మావతి ఏఎన్ఎం జలజ అంగన్వాడీ టీచర్లు జమున రమాదేవి నిషిత ఆశాలు లత మమత లావణ్య ఆయాలు లక్ష్మీ వల్లవి లక్ష్మీ పిల్లలు గర్భిణీలు బాలింతలు తల్లులు కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది.

## ఐక్యతతో యాదవ హక్కులు సాధించుకుందాం

అడహాక్ కమిటీ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గుల్లపేట గ్రామ యాదవ సంఘ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యాదవేని రాజ లింగం యాదవ్ రెబ్బాస్ మల్లన్న యాదవ్ మోతుకు మహేష్ యాదవ్ చిర్రం గంగన్న యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం సమస్యల పరిష్కారం జనాభా ప్రాతి పదికన యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు అనంతరం గుల్లపేట గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 61 మంది సభ్యత్వం తీసుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో గుల్లపేట గ్రామ యాదవ సంఘసభ్యులు గణవేని తిరుపతి యాదవ్ భూపతి రంజిత్ యాదవ్ గంగుల కొమురయ్య యాదవ్ రాజ కొమురయ్య యాదవ్ దానవేని మహేష్ యాదవ్ దానివేని కొమురయ్య యాదవ్ ముండ్ల మహేష్ యాదవ్ బొడ్డు గంగన్న యాదవ్ ముండ్ల గంగాధర్ యాదవ్ మంచాల గంగన్న యాదవ్ దానవేణి గంగాధర్ యాదవ్ యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రంలో తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతాయని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. వరంగల్ లో లక్షలాది మందితో ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో.. కోరుట్లఅసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం పట్టణ శివారులో ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ లు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 27 న వరంగల్ లో 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చెయ్యాలని, తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బీఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్ళీ తెలంగాణ బాగుపడుతుందని, కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, కేసీఆర్ గారి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్ళి తెలంగాణలో కేసీఆర్ పాలనే రావాలని అన్నారు. ఆటో కార్మికుల ఆర్థిక సాయం సమావేశంలో భాగంగా సభకు సంబంధించిన ఖర్చుల నిమిత్తంగా రూ. 5000 /లను బీఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ లకు మల్లాపూర్ మండలం ముత్యంపేట ఆటో కార్మికులు అందచేశారు. అలాగే మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, కోరుట్ల, మల్లాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు సభ ఖర్చుల కోసం కొంత నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజి ఎంపీపీ మారు సాయిరెడ్డి, బోయినపల్లి చంద్రశేఖర్ రావు, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సహకరించాలి

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతులకు అండగా ఉంటూ సహకరించాలని, రైతులు కూడా కేంద్రాల నిర్వాహకులకు సహకరించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండ లంలోని రామ లచ్చక్కపేట్, ఆత్మనగర్, ఆత్మకూర్, మెట్ల చిట్టాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూకంలో, తరుగు విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, సంబంధిత అధికారులు పరిశీలించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మెటుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,



తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి దీపిక, మెట్ల చిట్టపూర్ ప్యాక్స్ చైర్మన్ నవీన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, విడిసి అధ్యక్షుడు బండ శ్రీనివాస్, దుద్దుల తిరుపతి, ఆకుల రాజారెడ్డి, పాలెపు నీల, బండ రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లును రద్దు చేయాలి

### 13న హైదరాబాదులో ధర్నా విజయవంతం చేయాలి

### మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని మెట్ పల్లి మర్కజీ ఇంతేజామీ మిల్లాతే ఇస్లామియా కమిటీ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతు బొద్దిన్ పాషా డిమాండ్ చేశారు. గురువారం ఆయన మెట్ పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం దగ్గర మధ్యాహ్నం రెండు గంటలకు ధర్నా కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదరులు, అనుబంధ సంఘ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవుడికి అంకితం చేస్తూ ముస్లిం దాతలు ఇచ్చిన భూములు వక్ఫ్‌బోర్డు పరిధిలో అనాదిగా ఉన్నాయన్నారు. ఈ ఆస్తులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై ద్వేషంతో బడాబాబులకు అంటగట్టడానికి చట్టంలో మార్పులు తీసుకొని వచ్చిందన్నారు. పేదలకు చెందాల్సి న భూములను లాక్కోవడం ద్వారా ముస్లింలను ఆర్థికంగా బలహీనులను చేసి రాజకీయంగా, సామాజికంగా ఎదగకుండా చేయాలన్నది బీజేపీ లక్ష్ యమని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీల ఆస్తులకు రక్షణగా ప్రత్యేక వక్ఫ్ చట్టాన్ని రాజ్యాంగం అమలు చేసిందని, మోదీ ప్రభుత్వం ముస్లింలను అణగదొకేందుకు ఈ చట్టాలను సవరణలు చేయాలని చూస్తున్నదని, దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా అధిక సంఖ్యలో ధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు సల్మాన్ ఖాన్ షేక్ షాహిద్ హుస్సేన్ సయ్యద్ సిరాజుద్దీన్ మహమ్మద్ రిజ్వాన్ పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని అంబేద్కర్ యువజన సంఘ నాయకులు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరుతూ గురువారం ఎంపీడీవో చంద్రశేఖర్ వినతి పత్రం అందజేశారు. ఈనెల 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని, ప్రతిగ్రామంలో ఉత్సవాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించేలా గ్రామ అధికారులకు ఉత్తర్వులుజారీ చేయాలని కోరుతూ ప్రతి గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహాలకు కలర్ వేయించి, జయంతి రోజున జరిగే ఖర్చులు గ్రామసంఘాల ద్వారా కాకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే విధంగాచూడాలని ఎంపీడీవో ని కోరారు. దీనిపై ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి మండలంలోని అన్ని గ్రామాలలో అవసరమైన విగ్రహాలకు కలర్లువేయించి అధికారికంగానే అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేలా అధికారులకు ఆదేశాలు జారీచేస్తానని హామీఇచ్చారు. ఈయొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ రుద్ర ప్రధానకార్యదర్శి ఆనంద్, మాలసంఘం మండలఅధ్యక్షులు కారంఇంద్రయ్య, ఉపాధ్యక్షుడు రవి, జాయింట్



సెక్రెటరీ వినోద్, దశరథం నారాయణ, అజిత్, నగేష్, నరేష్ తది తరులు పాల్గొన్నారు.




# మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శికి సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇటీవల దేశి జరిగిన మెట్పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పసునూరి శ్రీనివాస్ లు విజయం సాధించారు. కంతి మోహన్ రెడ్డి మిత్ర బృందం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గురువారం సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు కంతి మోహన్ రెడ్డి, పసునూరి శ్రీనువాస్ శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు. పటాకులు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కంతి మోహన్ రెడ్డి, పసునూరి శ్రీనివాస్ అడ్వకేట్ గా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచి అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ సన్మానం నా బాధ్యతలను మరింత పెంచిందని అందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంకో మోహన్ రెడ్డి మిత్రబృందం సభ్యులు, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు జీవనజ్యోతి భీమా

మెట్‌పల్లి ప్రభాతవార్త:



పట్టణంలోని మున్సి పల్ కార్యాలయంలో కార్మికులకు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా పథకం, ప్రధానమంత్రి సురక్ష ప్రమాద బీమా పథకాన్ని కమిషనర్ మోహన్ గురువారం చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..18 నుండి 55 సంవత్సరాల లోపు ఉన్నవారు సంవత్సరానికి రూ. 436/కట్టి ప్రమాద బీమా చేయించుకున్నచో రెండు లక్షల ఇన్సూరెన్స్ పొందవచ్చని, ప్రతి సంవత్సరం ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపినారు. మున్సి పల్ కార్మికులకు అండగా ఉంటామని, ప్రతి నెలకు ఒకసారి పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్ చేయిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, శ్రీకాంత్, ముజీబ్, గంగాజల, నిజాం, అశోక్, నరేష్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కాశీభాగ్ ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

హనుమాన్ జయంతి పండుగ పురస్కరించుకొని పట్టణంలోని కాశీభాగ్, గోల్ హనుమాన్ ఆలయ పరిసరాల్లో మున్సిపల్ కార్మికులు గురువారం పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈసందర్భంగా పారిశుధ్య పనులనుమున్సిపల్ కమిషనర్ మోహన్ పర్యవేక్షి ంచి, తదనంతరం ఆయన మాట్లాడుతూ.. హనుమాన్ జయంతి రోజున పట్టణంలోని అన్ని హనుమాన్ ఆలయ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలని, అన్న ప్రసాదం జరిగే ఆలయాల్లో వాటర్ ట్యాంకర్ ద్వారా నీరు పోయవలెనని, ఆలయ పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, వీ నరేష్ ,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు . పెంచిన వంట గ్యాస్ సిలిండర్ తో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ రేట్లు తగ్గించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం దారుణమని విమర్శించారు దీనివల్ల ఉజ్వల పథకం లబ్ధిదారులు సాధారణ వినియోగదారుల తోపాటు మహాలక్ష్మి ్మ పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు.నిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అన్ని రకాల సరుకులు వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్యాస్ సిలిండర్ ధరలు



విపరీతంగా పెంచారు 2014 బిజెపి అధికారంలోకి రాకముందు గ్యాస్ సిలిండర్ 450 రూపాయలు ఉండేదని కానీ ఇప్పుడు బిజెపి వచ్చిన తర్వాత వెయ్యి రూపాయలకి గ్యాస్ సిలిండర్ పెంచడం చాలా దారుణం అన్నారు . ప్రజలు పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏగమంటి ఎల్లారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, గురిజాల శ్రీధర్ , సిపిఎం నాయకులు నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం , బెజుగం సురేష్, గుండు రమేష్ , గోవిందు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ సద్వినియోగం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

మొబైల్ ఫోన్ పోయిన చోరీకి గురైన సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ నమోదు చేసుకుంటే రికవరీ చేయవచ్చని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ తెలిపారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన,చోరీకి గురైన ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్) సీఈఐఆర్ పోర్టల్ ను 17మే2023 లో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని,ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు పొందడం జరుగుతుందని అన్నారు.ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.జిల్లాలో



ఇప్పటి వరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 1887 ఫోన్లు గుర్తించి 1587 ఫోన్లను సబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందించడం జరిగిందని,జిల్లాలో ఫోన్ల 84.1!! తో రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు.సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ అభినందించరు.పోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ , పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మురళి కృష్ణ, ఐ టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, ఎస్.ఐ శ్రీకాంత్, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజ్ కల్చర్ యూనిట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లాలోని మధ్య మానేర్ రిజర్వాయర్ జలాశయ పరిధిలో గల చీరవంచలో ఫిషిన్ ఫార్మ్ ఇండియా వారి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన కేజ్ కల్చర్ ను యూనిట్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం తనిఖీ చేశారు. రిజర్వాయర్ లో వృత్తాకార, పది 10 మీటర్ల డయా సర్క్యులర్ బోనులు, ఎనిమిది 55 మీటర్ల సైజు గల కేజ్ కల్చర్ ను యూనిట్లను ఏర్పాటు చేసి, దానిలో దాదాపు 4.2 లక్షల విత్తనాలను నిల్వ చేశారు. ప్రస్తుత మీడ్ మానేర్ రిజర్వాయర్ నీటి మట్టం తగ్గుముఖం పడుతుందని, ఎక్కువ పంజారాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని, ప్రస్తుత నీటి మట్టం 8 టిఎంసిలు మాత్రమే ఉన్నందున వేసవి కాలం, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మరిన్ని హెచ్చుతగ్గులు సంభవించే అవకాశం ఉందని ,ఫిషిన్ ఫాం ప్రైవేట్ లిమిటెడ్ వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మిడ్ మానేర్ రిజర్వాయర్ లో నీరు ఎక్కువ కాలం, అధిక లోతు ఉండి ఇతర జలచరాల భద్రతకు భంగం కాకుండా ఉండే అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసుకొని కేజ్ కల్చర్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నాలుగురు మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ బి గితే మహేష్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలో నలుగురు మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ తెలిపారు .శుక్రవారం జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం జిల్లా ఎస్పీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూఅపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్తమనికి మంత్రుల రాక సందర్భంగా సుమారు 300 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.యూనిట్ ప్రారంభోత్సవ ప్రాంగణంలో,విఐపి గ్యాలరిలో,సభ ప్రాంగణంలో,వివిఐపి, జనరల్ పార్కింగ్ ప్రదేశలలో బందోబస్తులో ఉన్న అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సదన్ కుమార్, మధుకర్, నాగేశ్వరరావు, ఆర్.ఐలు రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త



# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకేట్ల పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త //



మండలంలోని వీర్నపల్లి గ్రావ ంలో రాశిగుట్ట అడవి ప్రాంతంలో కంధకాల పని నిర్వహిస్తున్న ఉపాధి కూలీలకు గురువారం రోజు వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెడతానపల్లి చంద్రమోళి సుమారు 130 మజ్జిగ ప్యాకెట్లను కూలీలకు పంపిణి చేశారు కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ జోగుల మంజుల కాంతయ్య,టీ ఏ భూక్య గంగాధర్, ఫీల్డ్ అస్టెంట్ అజ్మీరా రాజు నాయక్, మేట్ గంగాధరి రాజు, సహాయ మేట్ పసుల బాబు,ఒద్యారం నాంపల్లి, గంగాధరి అనిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దార్ల తిరుపతి, సామల్ల సతీష్, జంగం మహేందర్, జంగం శంకర్, సామల్ల భూమరాజు, మల్లారపు రాములు, ఎల్లం, జోగుల జాషువా, ఇడుగుల బాబు, తోట రాజు,జంగం రాజాం, పాటి శ్రీను, పాటి రాజాం, మహిళ కూలీలు ఉన్నారు

# ధాన్యం కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### కోతలు పూర్తయిన రైతులకు టోకెన్లు అందజేయాలి

### ఈ.కే.వై.సి. 100 పూర్తి చేయాలికొనుగోలు కేంద్రాల్లో

### ధాన్యాన్ని సేకరించాలిఏవోలు ఏఈఓ లతో సమీ

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

జిల్లాలోని ఏవోలు, ఏఈవోలు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ధాన్యం కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. ధాన్యం సేకరణ,తేమశాతం గుర్తింపు, టోకెన్ల పంపిణీ, ఈ కేవైసీ, క్రాప్ బుకింగ్, మట్టి నమూనాల సేకరణ, విత్తనాల సేకరణ రైతు బీమా పిఎం కిసాన్ తదితర అంశాలపై జిల్లాలోని ఏవోలు, ఏఈవోలతో జిల్లా సమీకృత కార్యాలయం సమయంలో జిల్లా కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు పంట కోతలు పూర్తి అయిన రైతులకు టోకెన్లు అందజేయాలని, దానికి అనుగుణంగా ధాన్యాన్ని తేమ శాతం గుర్తించి కొనుగోలు చేయాలని ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని వ్యవసాయ అధికారులు రైతులకు తమతమ పరిధిలోని రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, రైతులకు సాగులో వస్తున్న ఆధునిక పద్ధతులు, మెలకువలు ఉత్పత్తి పెంచే సలహాలు సూచనలు అందించాలని,రైతుల ఈ.కే.వై.సి. 100!! పూర్తి చేయాలనీ ఆదేశించారు. మట్టి నమూనాల సేకరణ, విత్తనాల ఎంపిక తదితర అంశాలపై తమ పరిధిలోని గ్రామాలకు వెళ్లి అవగాహన కల్పించాలని ఆదేశించారు. రూ. 2500 విలువైన ఎరువుల బస్తాలు ప్రభుత్వం సబ్సిడీపై 266 రూపాయలకు అందజేస్తుందని తెలిపారు.రైతులు కూడా ఒక ఎకరాకు రెండు బస్తాల యూరియా వినియోగిస్తే సరిపోతుందని తెలిపారు. ఎక్కువ మోతాదులో ఎరువులు వేస్తే పంట, . ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే లో వడగళ్ల, అకాలవర్షాలతో రైతులు నష్టపోతున్నారని దీనిని నివారించేందుకు రైతులు 10 నుంచి 15 రోజుల ముందే రబీ(యాసంగి) సాగు పనులు మొదలుపెట్టాలని తెలిపారుజిల్లాలో రబీ(యాసంగి)లో మొత్తం ఒక లక్ష 81 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారని వెల్లడించారు. దీనిలో 99!! వారే సాగు చేశారని తెలిపారు. 2000 ఎకరాల్లో మొక్కజొన్న, మూడు వేల ఎకరాలు మిర్చి కూరగాయలు సాగు చేస్తున్నారని వివరించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జునరావు, జిల్లాలోని ఏవోలు, ఏఈవో లు తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ లో సిబ్లింగ్స్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్, (ప్రభాతవార్త):

ప్రేమ ఆప్యాయతల ద్వారా సమాజంలో శాంతియుత వాతావర్ణం నెలకొంటుందని,అభివృద్ధి సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో



స్కూల్ పాఠశాలలో జాతీయ సిబ్లింగ్స్ (తోబుట్టువులు) దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.తోబుట్టువుల దినోత్సవం ద్వారా ఆనందాన్ని పెంపొందించవచ్చన్నారు.గృహాలలో సంతోషాన్ని ఇచ్చేది తోబుట్టువులే అని, వారిని ఆప్యాయతగా చూడడం ద్వారా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించగలుగుతామని చెప్పారు. ప్రపంచం వ్యాప్తంగా వేడుకగా జరుపుకునే ఈ దినోత్సవం మన దేశంలో సైతం ఉత్సాహంగా ఉల్లాసంగా తోబుట్టువులందరు ఒక చోట సమూహంగా ఏర్పడి చాలా వైభవంగా నిర్వహించుకుంటారని గుర్తు చేశారు.దేశంలో సాంప్రదాయ పండుగైన రాఖీ పండుగ మాదిరిగానే ఈ దినోత్సవాన్ని ఉత్సవంలా నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ ఆనవాయితి ద్వారా ప్రేమ ఆప్యాయతను పెంపొందిస్తూ సోదర భావాన్ని చాటుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండలం లోని మన్నెంపల్లి గ్రామం లో శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి విగ్రహం తో పాటుగా ధ్వజ స్తంభం వినాయక నాగేశ్ నవగ్రహాలు గురువారం అత్యంత వైభవం గా పునః ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమం



ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీనివాస్ రావు ను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎల్ గౌడ్,ఆలయ ధర్మ కర్త మున్నూరు గోవిందరావు, గాండ్ల శ్రీనివాస్, గద్దం శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేశం, శ్రీనివాస్, గుంటి మధుకర్, పారునంది జలపతి, కొయ్యడ శ్రీనివాస్, రావుల కృష్ణ, సుదగోని పరుశరాములు, నాంపల్లి ఆంజనేయులు, బుర్ర వెంకటేష్, శ్రీనివాస్ పోతుగంటి సాగర్ నిస్సార్, సందీప్ మహిళ భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయినిపల్లి పిహెచ్‌సిలో స్పెషల్ ఇమినైజేషన్ క్యాంపెయిన్

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో " స్పెషల్ ఇమినైజేషన్ క్యాంపెయిన్ " పై మండల అధికారులతో సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలం వైద్య అధికారి డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు లోపు పిల్లలలో వ్యాధి నిరోధక టీకాలు తీసుకోని పిల్లలకు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన, ఇటుక బట్టీలలో ఉన్న పిల్లలు, వివిధ కారణాల చేత టీకాలు వేయించని పిల్లలందరికి ఏప్రిల్ 21 నుండి 28 వరకు, మే నెలలో 21 నుండి 28 వరకు, జూన్ నెలలో 23 నుండి 30 వరకు స్పెషల్ వాక్సినేషన్ క్యాంపెయిన్ కార్యక్రమంలో టీకా లు వేయగలమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బోయినిపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ వినోద్, మండల తహశీల్దార్ నారాయణ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి జయశీల, డాక్టర్ విస్మృతన, డాక్టర్ శిరీష , మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ శశి కుమార్, హేమలత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నిర్మల లు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి బ్యాటరీ బైక్ అందించిన ఎమ్మెల్యే కవ్వం పల్లి...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండలం లోని రేణికుంట గ్రామానికి చెందిన దివ్యాంగుడు బోయిని సంపత్ రోడ్డు ప్రమాదం జరిగి రెండు కాళ్ళు చితికిలబడి నడవలేక మంచానికే పరిమితమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కవ్వం పల్లి



వెంటనే స్పందించి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి 40 వేల రూపాయల విలువ గల మూడు చక్రాల బ్యాటరీ బైక్ ను సంపత్ కు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం క్యాంపుకార్యాలయం లో అందజేశారు. ఈ సందర్భంగా బోయిని సంపత్ సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో యంపిడిఓ విజయ్ కుమార్, రేణికుంట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక రాజు, తమ్మనవేణి రాములు యాదవ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కుంట రాజేందర్ రెడ్డి, కొండల్ రావు, కరుణాకర్, ఎలుక శ్రీధర్, శ్రీనివాస్ గౌడ్, లింగయ్య, దివాకర్, మ్యొదయ్య, అశోక్, నారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపల్లిలో కాంగ్రెస్ పాదయాత్ర...

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం సదాశివ పల్లి గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ముందుగా గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేసిన, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,



మహాత్మా గాంధీ చిత్రపటాలను పట్టుకొని వాడవాడలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు రవీంద్ర చారి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ పరిరక్షణ ను కాపాడుకోవాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ ని విమర్శించడమే బిజెపి పార్టీ పనిగా పెట్టుకుందన్నారు. అనంతరం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రవీంద్ర చారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ చైర్మన్ ఒడెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, జిల్లా నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, బుర్ర శ్రీకాంత్, ఎడ్ల శ్రీధర్, బుర్ర శ్రీధర్, దూలం దేవేంద్ర వీరస్వామి, రాపాక సుభాష్, ఏడవ డివిజన్ అధ్యక్షుడు బండి మల్లేశం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు ఏనుగు చొక్కా రెడ్డి, మాచర్ల తిరుపతి, సత్తయ్య, పిట్టల శ్రీనివాస్, నాగెల్లి నరసయ్య, కందుకూరి శ్రావణ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ,రాష్ట్ర నికి శ్రీరామరక్ష కాంగ్రెస్...

**బడుగు బలహీన వర్గాల దైవం అంబేద్కర్..**

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ**

**ఘనంగా ముగిసిన జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ పాదయాత్ర..**

మానకొండూర్, ప్రభాతవార్త,:

భారత దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష కాంగ్రెస్ పార్టీ అని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలో ముగిసిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమానికి ముంజంపల్లి గ్రామానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాజ్యాంగ పరిరక్షణ కోసం కేంద్రంలోని బీజేపీ కుట్రలను తిప్పి కొడదామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఏప్రిల్ 2 నుండి 10 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పరిరక్షణ పాదయాత్ర కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. బీజెపి కేంద్ర ప్ర భుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తేవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. పెద్ద పెద్ద కుబేరులను కాపాడేందుకే రాజ్యాంగ సవరణకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. వీటిని తిప్పి కొట్టే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఏఐసీసీ అగ్రనేత చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజలు, ముఖ్యంగా అనగారిన వర్గాలు మద్దతు ఇవ్వాల ని కోరారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాపాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు. పాదయాత్ర ముగిసిన అనంతరం మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని రవీంద్ర చారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముంజంపల్లి ని ఇందిరమ్మ పథకం లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మరి ఓడెల యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్,అధికార ప్రతినిధి రామిడి తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు కనకయ్య, మండల నాయకులు డి.శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, కనకం అశోక్, మల్లికార్జున్, గుజ్జ ప్రభాకర్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఇర్ఫాన్, గుడాల మహేందర్, దూలం దేవేంద్ర, వాల అంజిత్ రావు, మండల నాయకులు తదితరులు ఉన్నారు.



## ఘనంగా మండల అధ్యక్షుడు రవీంద్ర చారి జన్మదిన వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండల కేంద్రంలో ని పల్లె మీది బస్టాండ్ వద్ద మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి జన్మదిన సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రవీంద్ర చారి పాల్గొనగా, గజమాలతో ఘనంగా సన్మానం చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేశారు. యూత్ నాయకులు, కార్యకర్తలు మండల నాయకులు మండల అధ్యక్షుడు రవీంద్ర చారి కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ చైర్మన్ ఒడెలు, వైస్ చైర్మన్ తిరుమలరెడ్డి, మండల నాయకులు కనకం అశోక్, కొండ్ర సురేష్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, డి.శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, బాపు, శంకర్, ఎండి ఇర్ఫాన్, ముక్కెర సతీష్, వాల అంజిత్ రావు,జీడీ శ్యామ్, కొమురయ్య, చారి, ప్రేమ్ కుమార్, ఎడ్ల శ్రీధర్, ముక్కెర సతీష్, సహదేవ్, దేవేంద్ర వీరస్వామి, కనకం కుమార్, కనకం ఒడెలు, బండి మల్లేశం, శ్రీధర్ గౌడ్, సంపత్, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు



# అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

రీజనింగ్ ,ఆప్టిట్యూడ్ వలన విద్యార్థులకు చాలా కీలకమైన అంశాలతో పాటు విజయాలను అందించడంలో విశేష పాత్ర పోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఇంటర్నేషనల్ రీజనింగ్,ఆప్టిట్యూడ్ ఒలంపియాడ్లో బంగారు పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వారి మేధస్సుకు కొలమానంగా రీజనింగ్ , ఆప్టిట్యూడ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ అంశాలలో విద్యార్థులకు చాలా లాభాలు చేకూరుతాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు సృజనాత్మకతతో పాటు కొత్త ఆలోచనలు పెంపొందిస్తూ నిర్ణయాత్మక శక్తిని పోషిస్తుందని తెలుపుతూ వారు అవలంభిస్తున్న విద్యా విధానానికి గొప్ప ప్రతీకా అని అభివర్ణించారు. విద్యార్థులకు ఈ అంశం ద్వారా సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో, సమాజంలో ఎదురవుతున్న పలు విషయాలను తెలుసుకోవడానికి దోహద పడుతుందని చెప్పారు.ఈ విషయానికి ఉన్న విశిష్టతను దృష్టిలో పెట్టుకొని పలు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటూ ప్రపంచ స్థాయి ప్రమాణాలను పాటిస్తు విద్యను అందిస్తున్నామని చెప్పారు.ఇటీవల కాలంలో ప్రముఖ పోటి పరీక్షల సంస్థ అయిన సిల్వర్ జోన్ ఫౌండేషన్ వారు పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన సిల్వర్జోన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ పోటీలలో పాఠశాలకు చెందిన యల్. రామన్ (బంగారు పతకం), యం. శివేన్రెడ్డి (రజత పతకం), యస్.పి. క్రిష్ణ చైతన్య(బంగారు పతకం), జి. సాయి నంహిత్( బంగారు పతకం), పి. శ్లోక( రజత పతకం), యం. హిమేష్ చంద్ర, (బంగారు పతకం) డి. ఉదయశ్రీ(రజత పతకం),తదితరులు పతకాలు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.పతకాలు సాధించిన విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్లోలో మరిన్ని ఘన విజయాలను సాధించి పాఠశాలకు వన్నె తెవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కరీంనగర్,ప్రభాతవార్త:**

రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో ఎలాంటి తరుగు, కోతలు విధించవద్దని, ధాన్యం కల్లాల వద్ద రైతులకు అన్ని వసతులు కల్పించాలని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్ తో కలిసి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల శాఖ అధికారులతో,రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ప్రభుత్వం ఎటువంటి లోటూ రానివ్వడం లేదన్నారు.రెండు లక్షల రూపా యల రుణమాఫీ, రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గంలో ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చివరి ఆయకట్టు వరకు సాగు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు.గత కొనుగోళ్లలో రైతుకు 48 గంటల్లోగా ధాన్యం విక్రయ సొమ్ము చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు.యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రైతుకు కావలసిన అన్ని వసతులు, సౌకర్యాలను కల్పించాలని సూచించారు.తేమ, తాలు పేరిట ధాన్యంలో కోతలు, కటింగ్ వంటివి చేయరాదని అన్నారు.రైతులు ఎక్కువ కాలం కల్లాల వద్ద నిరీక్షి ంచకుండా చూడాలన్నారు.ధాన్యం రవాణా చేసే లారీలు వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లరకు తరలించాలని అన్నారు.రైస్ మిల్లర్ల సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో గత పంట సీజన్లలో ఎలాంటి కోతలూ లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుత యాసంగిలోనూ అదే తరహాలో కొనుగోళ్లు జరపాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కట్టింగ్ విధించవద్దని మిల్లర్లను ఆదేశించారు. రైతులు శుభ్రమైన, పక్వానికి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా గతంలోనే హార్వెస్టర్లకు సమావేశం నిర్వహించామని తెలిపారు. షెడ్యూల్ హార్వెస్టింగ్ పై కూడా అవగాహన కల్పించామని అన్నారు. కాబట్టి ఈసారి మిల్లర్లకు ఇబ్బందులు ఉండవని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్షీ ్మ కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు పాల్గొన్నారు.



# ఎస్ఆర్ఆర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజి ఆర్ట్స్, సైన్స్ ,జంతు శాస్త్ర విభాగము విద్యార్థులు జిల్లా కేంద్రంలోని కొత్తపల్లి చెరువును గురువారం సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ క్షేత్ర పర్యటనలో కొత్తపల్లి చెరువులో సజీవ ,నిర్జీవ కారకాలను పరిశోధించి నీళ్లలోని సూక్ష ్మ జీవకాలను సేకరించి జంతు విభాగ ప్రయోగశాలలో వివిధ రకాల సూక్ష ్మ జీవకాలను మైక్రోస్కోప్ కింద చూసి ఆ జీవులను గుర్తించారు. దీంతో విద్యార్థులలో చెరువులో జీవించే సూక్ష ్మజీవుల మీద అవగాహనను, సైన్స్ పట్ల కుతూహలాన్ని పెంచుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ, రాష్ట్ర టిజిసిజిటిఏ కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, జంతుశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కిరణ్,డాక్టర్ రవీందర్, డాక్టర్ తోట మహేష్, సమత, ప్రీతి, విద్యార్థులు ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు.



# మహనీయుల జయంతి పోస్టర్ ఆవిష్కరన

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**

మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నాలుగు రోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ లు గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు.అన్ని డిగ్రీ, పీజీ అనుబంధ కళాశాలల సమన్వయంతో విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఎన్ఎస్ఎస్ సెల్ లు కలిసి బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విసి తెలిపారు.




# కరీంనగర్ వార్త

# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభకు ఎమ్మెల్యే ప్రశంస

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన ఎన్ టి ఎస్ ఓ ఫలితాల్లో ప్రతిభ చూపి బహుమతులు సాధించి తమ సత్తా చాటగా, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. ఐదో తరగతికి చెందిన శ్రీ ప్రణవ్ గ్రాండ్ ప్రైజ్ ల్యాప్ టాప్ , ఏడో తరగతి చెందిన జ్ఞాన సాయి దీపక్ మొదటి బహుమతి ట్యాబ్, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్, ఆరవ తరగతి



చెందిన శాన్విక రెండో బహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్, 9వ తరగతి చెందిన శ్రీనిధి మూడవ బహుమతి గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్, నాలుగో తరగతికి చెందిన శ్రీ వాసు, ఎనిమిదో తరగతి చెందిన అగ్రజ్ నాలుగో బహుమతి గోల్డ్ మెడల్ ,మెరిట్ సర్టిఫికెట్ ఐదో తరగతి చెందిన అన్విత రెడ్డి, 9వ తరగతి చెందిన సుశాంత్ రెడ్డి, అమూల్య ఐదవ బహుమతి, గోల్డ్ మెడల్ మేడ్ సర్టిఫికెట్ అందుకోగా, గురువారం క్యాంప్ కార్యాలయంలో కలిసిన విద్యార్థులను బహుమతులు ప్రదానం చేసి ప్రోత్సహించారు . విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరుస్తూ సమాజంలో మంచి భవితగా ఎదగాలని ఇంకా మునుముందు ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు . పాఠశాల ఏజీఎం రాజు మాట్లాడుతూ, కేవలం పాఠశాల స్థాయిలోనే కాకుండా నేషనల్ లెవెల్ పరీక్షల్లో పాల్గొని విద్యార్థులు తమ సత్తా చాటారన్నారు. ఈ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి , కోఆర్డినేటర్స్ ప్రవీణ్, విజయలక్షి ్మ, నూరి , డీన్ కృష్ణ, తిరుపతి, ఇన్చార్జెస్ మమత ,కృష్ణవేణి, ఏవో జ్యోతి రెడ్డి , ఒలంపియాడ్ ఇన్చార్జ్ కవిత ,సౌజన్య, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని..

## వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్. కార్తీదేవంపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం..

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దేవంపల్లి గ్రామంలో పీవీ నరసింహారావు వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్ ,కరీంనగర్ వారి జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిభిరం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కార్తీక మాట్లాడుతూ.. ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు పశు వైద్య చికిత్స నేర్చుకోవాలని ,రైతులకు సేవలందించాలన్నారు. ఈ వైద్యశిబిరం లో సుమారు 45 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించిన తెలిపారు..ఈ కార్యక్రమం లో డా .వినీత ,మానకొండూర్, పచ్చునూర్ పశువైద్యాధికారి డా .సుష్మిత , డా .అరవింద్ రెడ్డి ,సిబ్బంది కనకయ్య ,సంధ్య రాణి ,వెంకటయ్య ,అరుణ్ సాగర్ ,కళాశాల సిబ్బంది,విద్యార్థులు ,రైతులు పాల్గొన్నారు.



# ఈదురుగాలులతో నేలకొరిగిన మొక్కజొన్న పంట..

### 150 ఎకరాలలో నష్టం..
### రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..
### రైతు సంఘం నేత రాములు

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

అతివృష్టి, అనావృష్టి మరో పక్క మద్దతు ధరలు లభించక, పాలక ప్రభుత్వాలతో సతమతమవుతున్న రైతాంగాన్ని ప్రకృతి సైతం పగపట్టడంతో ఈదురుగాలులతో సుమారు 150 ఎకరాలలో నోటికాడికి వచ్చిన మొక్కజొన్న పంట నేలకొరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని అంకుషాపూర్, శ్రీరాములపల్లి, కనగర్తి పరిసర గ్రామాలలో ఒక్కసారిగా ఈదురుగాలులు భీభత్సం సృష్టించడంతో, ఇప్పుడిప్పుడే పీచు తోడుతూ చేతికి అందివస్తున్న పంట నేలకొరగడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. నష్టపోయిన సమాచారం తెలుసుకున్న తెలంగాణ రైతు సంఘం నాయకులు చెల్పూరి రాములు రైతులతో కలిసి ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి, అంకుషపూర్, కనగర్తి గ్రామాల శివారులో నేలకొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. అనంతరం రైతు సంఘం నాయకులు రాములు మాట్లాడుతూ ఈ ఆకాల ప్రకృతి భీభత్సవానికి ఈదురు గాలుల వల్ల చేతికి వచ్చిన మొక్కజొన్న పంట సుమారు 150ఎకరాల వరకు నేలకొరిగిపోయిందని రాములు ఆవేదన వ్యక్తం చేసారు. వేసంగి పంట మొక్కజొన్న ఆరుతడి పంట కావడంతో, రైతులు ఈ 90రోజుల పంట వేయడం జరిగిందని, ఇప్పటికే అన్ని విధాల సతమతమవుతున్న రైతాంగానికి ములిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఈదురుగాలుల వల్ల మొక్కజొన్న పంట నేలపాలు అయిందని రాములు ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రైతులపై చొరవ తీసుకుని, నష్టపోయిన పంటలను పరిశీలించడానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను తక్షణమే గ్రామాలకు పంపాలని రాములు విజ్ఞప్తి చేసారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 50వేల చొప్పున నష్టపరిహారం ఇప్పించేలా కృషి చేయాలని రాములు విజ్ఞప్తి చేసారు. ప్రతియేట హుజురాబాద్ డివిజన్ పరిధిలోని పలు మండలాల పరిధిలో ఈదురుగాలుల వల్ల, వడగల్ల వర్షాల వల్ల పంట పొలాలు చిన్నబిన్నకావడం, రైతాంగం నష్టపోవడం వలన రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాములు ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం అతివృష్టి, అనావృష్టిల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పుకుంటూ హామీలకే పరిమతమవుతున్నారని, నష్టపోయిన రైతాంగాన్ని ఎక్కడ ఆదుకున్న దాఖలాలు లేవని రైతుసంఘం నాయకులు రాములు తీవ్రంగా ఆరోపించారు. ప్రతియేట రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వాలే ఫసల్‌భీమా అమలు చేయాలని రాములు డిమాండ్ చేసారు. తక్షణమే నష్టపోయిన పంటలను పరిశీలించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గ్యారంపల్లి సంతోష్, శ్రీకాంత్, శంకర్‌రావు, రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఇష్టపడి చదివి.. ఉన్నత శిఖరాలకు ఎదగాలని..

### సమాజ సేవలో పాలుపంచుకోవాలి..
### కళాశాల చైర్మన్ ముష్కే వీరరాజు

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

విద్యార్థినీ, విద్యార్థులు చిన్ననాటి నుండి తల్లిదండ్రులు విద్యనేర్పిన గురువుల ఆశీస్సులతో ఇష్టపడి చదివి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తమ వంతుగా సమాజ సేవలో పాలుపంచుకోవాలని గాయత్రి డిగ్రీ, పిజీ కళాశాల చైర్మన్ ముష్కే వీరరాజు విద్యార్థులకు విజ్ఞప్తి చేసారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాయత్రి కళాశాలలో అట్టహాసంగా నిర్వహించిన డిగ్రీ ఫైనలియర్, పిజీ ఫైనలీయర్ విద్యార్థుల విడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ముష్కే వీరరాజు మాట్లాడుతూ కరీంనగర్ పాత జిల్లా పరిధిలో మారుముల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పాతిక సంవత్సరాలుగా కార్పోరేట్ స్థాయి ఉన్నత విద్యను అందిస్తూ, ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన సంతృప్తి మిగిలిందన్నారు. ప్రతి విద్యార్థికి తన జీవితంలో ఒక లక్ష్యం, దృఢ సంకల్పంతో ఏర్పరుచుకుని, శక్తివంచన లేకుండా ఈ దిశగా శ్రమ పడుతూ అడుగులు వేయాలని ఆయన విద్యార్థులను కోరారు. జమ్మికుంట పరిసర ప్రాంతాలలోని గ్రామీణ విద్యార్థినీలు పదోవ తరగతి, ఇంటర్మిడియట్‌తో వారి చదువులు అంతటితో ఆగిపోకుండ జీవితంలో ప్రతి యువతి, యువకులు అత్యున్నత యునివర్సిటీ స్థాయి చదువులు చదవాలని ఏర్పాటు చేసిన గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల ఈ రోజు ప్రతియేట యూనివర్సిటీ స్థాయంలో విద్యార్థులు ఇష్టపడి చదివి, అత్యంత ప్రతిభ కనబరుస్తూ, ఉన్నత శిఖరాలకు ఎదగడం వారి తల్లిదండ్రులకు, కళాశాల యాజమాన్యానికి, జమ్మికుంట ప్రాంతానికి ఈ కళాశాల విద్యార్థులు కీర్తి కిరటాలుగా రాణించడం ఆనందదాయకం అన్నారు. ఈ కళాశాల మొత్తంలో చాలా సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య రియంబర్స్‌మెంట్స్‌తో వందలాది మంది విద్యార్థులకు విద్యనందిస్తున్నామని వీరరాజు అన్నారు. చదువుకున్న ప్రతి విద్యార్థికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగాలు అందిరికి అందించలేవని, మనం నేర్చుకున్న విద్యకు ప్రైవేట్ కార్పోరేట్ సెక్టార్‌పై దృష్టి సారించడం, నలుగురు విద్యార్థుల కలిసి, ఒక ప్రాజెక్టును రూపొందించుకుని, నలుగురు ఉపాధి కల్పించడం కోసం ఎన్నో మార్గాలు ఎంచుకోవాలని చైర్మన్ వీరరాజు విద్యార్థులకు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సద్దన కుమారస్వామి మాట్లాడుతూ ఇక్కడ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు, వారిలో చక్కటి క్రమశిక్షణ అంతకు మించిన ఆత్మస్థైర్యంతో కళ్యాశాల నుండి పోయి ఎందరికి మార్గదర్శకాలుగా నిలుస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేసారు. ఈ విడ్కోలు సమావేశంలో



విద్యార్థినీ, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాగశ్రీ, అంజిబాబు, రమేష్, భాస్కర్, సాగర్, రాజేందర్, మధు, కిషన్‌లతో పాటు వందలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థులకు మెమెంటో బహుకరించారు.

# దళితబంధు ఇక వచ్చేనా..

## సమరానికి సద్దిమవుతున్న లబ్దిదారులు

### అధికారులకు వినతి పత్రం అందజేత.. ఆకినపల్లి శీరిష..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

గత ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గంలో పైలేట్ ప్రాజెక్టుగా తీసుకున్న దళితబంధు పథకం మొదటి విడుత తీసుకున్న లబ్దిదారులకు రెండోవ విడుత ఇవ్వకుండా, మొదటి విడుత సైతం రాని వారికి దళితబంధు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం జివో విడుదల చేసి మూడు నెలలు గడుస్తున్న అధికారులు, పట్టిపట్టనట్లు నియోజకవర్గంలోని నాయకులు, జిల్లా అధికారులు దళితుల సమస్యపై దృష్టి సారించడంలేదని, ఈ దళితబంధు ఇక వచ్చేనా..? మరో సమరానికి సిద్దమవుతున్నమంటూ గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లకు దళిత బంధు సాధన సమితి రాష్ట్ర నాయకురాలు ఆకినపల్లి శిరిష, నియోజకవర్గ ఇంచార్జి కొలుగూరి సురేష్‌లు వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గానికి చెందిన రాజకీయ నాయకులు, అధికారులు దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, జివోలు విడుదల చేసి, మూడు నెలలు గడుస్తున్న ఇంత వరకు అతిగతి లేదని, పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆకినపల్లి శీరిష, సురేష్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం పరిధిలో అధికారులు తుతు మంత్రంగా అక్కడక్కడ గ్రౌండింగ్ చేయడమేకానీ, నిదులు మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు. ఇంతకి రాష్ట్ర ప్రభుత్వం దళితులకు రెండోవ విడుత నిధులు మంజూరు చేస్తుందా..? చేయదా..? అన్న మీమాంసలో వస్తుందో.. రాదోనన్న అప్పుల భారంతో లబ్దిదారుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని శిరీష అన్నారు. జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ అయాజ్, మండల అభివృద్ధి అధికారులకు యూనిట్ వెరిపికేషన్ వెంటనే మొదలుపెట్టాలని వినతి పత్రంలో దళిత సాధన సమితి విజ్ఞప్తి చేసింది. జిల్లా కలెక్టర్ నుండి యూనిట్ వెరిఫికేషన్ చేయాలని ఇక్కడ అధికారులకు ఆధేశాలు వచ్చిన దళితబంధు విషయలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. దళితులను మభ్యపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలు గతంలోనే రోడ్డెక్కి ఎన్నో పోరాటాలు చేసి, ముందుకు సాగామని, చివరకు ప్రభుత్వం దిగివచ్చి, జనవరి 27న ఎస్సి కార్పోరేషన్ ఈడి నుండి ఆర్డర్ కాపీ రిలీజ్ చేసిందని, ఆయన ఎలాంటి ప్రక్రియలు మొదలుకాలేదని వారు అన్నారు. అంబేద్కర్ జయంతి లోపు దళితబంధు గ్రౌండింగ్ మొదలుపెట్టకపోతే తిరిగి 5వేల దళిత కుటుంబాలతో రోడెక్కి పోరాటం చేస్తామని ఆకినపల్లి శీరిష హెచ్చరించారు. స్థానిక ఎన్నికల కోడ్ వచ్చేలోపే దళిత బంధు నిధులు పూర్తిస్థాయిలో మంజూరు కావాలని శీరిష, సురేష్‌లు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆకినపల్లి ఆకాస్, ప్రవీణ్, సిలివేరి దయాసాగర్, సరిగొమ్ముల విజయ్, భాస్కర్,పాల్గొన్నారు.



## హుజూరాబాద వార్త



# పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి.. వారి ప్రాణాలు కాపాడండి..

### తల్లిదండ్రులకు ఎసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

వేసవికాలం వచ్చేసింది.. పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు వచ్చాయి. పిల్లలు ఇళ్లకు చేరుకుంటున్నారు. వేసవిలో గ్రామాల్లో ఎన్నో సరదాలు ఉంటాయి. అందులో ముఖ్యంగా జీవితంలో ప్రతి వ్యక్తికి ఈత నేర్చుకోవడం అన్నది.. అత్యంత ముఖ్యం. పెద్దలు పిల్లల వెంట లేకుండా పిల్లలను చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు, బావుల వద్దకు ఈత కొట్టడానికి వెళ్లనివ్వకండి. అత్యవసరం అనుకుంటే వారి వెంట



తల్లిదండ్రులు, ఇంటి పెద్దలు వెళ్లి, ఈత నేర్చుకోవడానికి సంబంధించినటువంటి సురక్షితమైన ట్యూబులు, ఆనగపుకాయ బుర్రలు, ఇతత్ర నీటిలో తేలియాడే వాటిని తీసుకెళ్లి, అరగంటో.. గంటో.. ఈత నేర్పించండి కానీ, పిల్లలను చెరువుల వైపు వెళ్లనివ్వకూడదని హుజురాబాద్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాస్‌జీ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు. వేసవి తాపం తీర్చుకోవడానికి పూర్తి స్థాయిలో ఈత వచ్చినవాళ్లు ఒంటిలో శక్తి ఉన్న వాళ్లు, మాత్రమే నీటి వద్దకు వెళ్లాలని, నీటిలో ఈత రాని వారు ఎట్టి పరిస్థితుల్లో బావుల వద్దకు వెళ్లవద్దని, ఈ సరదా మాటున ప్రమాదం పొంచిఉన్నదని ఎసిపి శ్రీనివాస్‌జీ తలిదండ్రులకు వివరించారు. ఈత రాదన్న విషయాన్ని గ్రహించి, నీటిలో దిగడం వల్ల చాలా వరకు ప్రతియేట పిల్లలు, యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఎసిపి ఆవేదన వ్యక్తం చేసారు. వేసవి కాలంలో ఇంటికి వచ్చిన పిల్లలపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేస్తూ, వారి పట్ల ఓ కన్నేసి ఉంచాలని ఆయన కోరారు. ఇది ఇలా ఉండగా, మైనర్‌లైన పిల్లలకు మోటర్ డ్రైవింగ్ వచ్చిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలను ఎట్టిపరిస్థితుల్లో వారి చేతికి ఇవ్వరాదని, ఎక్కడైన మైనర్ పిల్లలు డివిజన్ పరిధిలో వాహనాలు నడిపినట్లు పోలీస్ యంత్రాంగం దృష్టికి వస్తే.. మోటర్ వాహనాలను సీజ్ చేసి, తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని ఎసిపి శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరి కంటే ఎక్కువ త్రిబుల్ సవారీ వెళ్లే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్రవాహన దారులు విధిగా హెల్మెట్ వాడాలని ఎసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞపినత చేసారు.

# బిజెపి కార్యకర్త తల్లి మృతి...

### -- బిజెపి జిల్లా అధ్యక్షుని నివాళి

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిజెపి నేత పైడిపల్లి శ్రీనివాస్ తల్లి లక్ష్మి బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా, తమ నాయకుల ద్వారా సమాచారమందుకొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి  గురువారం ఆ గ్రామానికి తమ బిజెపి నేతలతో చేరుకొని మృతురాలి పార్థివ దేహం పై పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం మృతి కి గల కారణాలను తీసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నేతలు ఉడుత కుమార్, ఐలవేని కుమార్, తిప్పని సమ్మయ్య, హరీష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఓదెలు, అరవింద్, గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, సంపత్, మహేందర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన

**జిల్లాలో 90 శాతం రేషన్ బియ్యం పంపిణీ పూర్తి**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**లబ్ధిదారు నివాసంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, జిల్లాలో ఇప్పటికే 90 శాతం రేషన్ పంపిణీ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని పెద్ద కల్వల గ్రామంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు రాజేశ్వరి రవి నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్‌లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారులతో కలిసి భోజనం చేశామని అన్నారు. సాధారణంగా ప్రతి నెల 15 నుంచి 20వ తారీఖు వరకు రేషన్ బియ్యం పంపిణీ కొనసాగుతోందని, ఈ నెల సన్న బియ్యం పంపిణీ చేయడంతో 4వ తారీఖు ప్రారంభిస్తే 4 రోజులలో 90 శాతానికి పైగా పూర్తయిందని, సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని అన్నారు. గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగేదని, నేడు సన్న బియ్యం ప్రజలు చాలా సంతోషంతో తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిఎం శ్రీకాంత్, డిప్యూటీ తహశీల్దార్ మహేష్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జీరో హార్మ్... జీరో యాక్సిడెంట్స్ లక్ష్యం పాటించాలి

**-డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎన్.నాగేశ్వరరావు**
**-రామగుండం రీజియన్ రక్షణ అవగాహన సదస్సు**

గోదావరిఖని, ప్రభాతవార్త:




ప్రతీ ఒక్కరూ సింగరేణి లక్ష్యమైన జీరో హార్మ్... జీరో యాక్సిడెంట్స్ లక్ష్యం పాటిస్తూ ప్రమాద రహిత సింగరేణిగా మార్చాలని హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎన్.నాగేశ్వర రావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ బానోతు వెంకన్న సూచించారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రామగుండం రీజియన్ రక్షణ అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎన్.నాగేశ్వర రావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ బానోతు వెంకన్న హాజరయ్యారు. ఈ సదస్సులో కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్, అడ్రియాల ప్రాజెక్ట్ జిఎం నాగేశ్వర రావు, రెస్క్యూ జిఎం శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ 2 ఇన్‌ఛార్జి జిఎం రాముడు, రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం కెహెచ్ఎన్.గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గనులలో రక్షణపై ప్రతి ఒక్కరిలో అవగాహన ఉండేలా చర్యలను చేపట్టాలని తెలిపారు. గనులపై పని ప్రదేశాలలో రక్షణ స్లొగన్స్ ఏర్పాటు చేయాలని, భూగర్భ గనులలో త్రాగునీరు, రెస్ట్ షెల్టర్స్, ఫస్ట్ ఎయిడ్ షెల్టర్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. రిజల్ట్ ఓరియంట్ ఇన్‌స్పెక్షన్ అండ్ సెల్ఫ్ రెగ్యులేషన్ అమలు పరచాలని, రూఫ్ ఫాల్ కాకుండా స్టాట కంట్రోల్ చాలా ముఖ్యమైనదని, దీనిని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రూఫ్‌లను కింద పడకుండా జాగ్రత్తగా కాపాడాలని, అలాగే సైంటిఫిక్ స్టడీ చేస్తూ ఎల్లవేళలా పర్యవేక్షిస్తూ ఉండాలని, ఇన్ ద్యూస్ బ్లాస్టింగ్‌లో తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, సపోర్ట్ ప్లాన్‌ను నిరంతరం పరిశీలిస్తూ, రూఫ్ సపోర్ట్‌ను నిరంతరం పై అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షిస్తూ ఉండాలని, పనిలో ఆతృత అవసరం లేదని సూచించారు. గనులలో గతంలో జరిగిన ప్రమాదాలపై సమీక్షించి, మరలా పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సమీక్షించారు. ఏరియాల వారిగా రక్షణ వ్యవస్థ పటిష్టంగా చేసేందుకు చేపట్టాల్సిన ప్రణాళికల గురించి అధికారుల సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి చంద్ర శేఖర్, ఏజంట్లు చిలక శ్రీనివాస్, రమేష్, అధికారులు సాయి ప్రసాద్, నెహ్రూ, మల్లేశం, రమేష్ కుమాం, రామగుండం రీజియన్ సేఫ్టీ అధికారులు, వివిధ గనుల మెనేజర్లు, రక్షణ అధికారులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్ నిరుపేద విద్యార్థులకు ఎంతో ఉపయోగం

**-ఆర్జీ 2 అఫిషియేటింగ్ జిఎం ఎం.రాముడు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

దూర ప్రాంతాలకు వెళ్లకుండా సమీపంగా సింగరేణి యాజమాన్యం సెక్టార్ 3 పాఠశాలలో ఉచితంగా కోచింగ్ ఏర్పాటు చేయడం వల్ల చాలా మంది నిరుపేద విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని ఆర్జీ 2 అఫిషియేటింగ్ జిఎం ఎం.రాముడు అన్నారు. సెక్టార్3 సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఆదేశాల మేరకు ఈ శిక్షణను ఏర్పాటు చేయడం జరిగిందని, పాలిటెక్నిక్ ద్వారా అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సింగరేణి పాఠశాల విద్యార్థులు, సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పరిసర ప్రాంత విద్యార్థులు వినియోగించుకొని, మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్ డిజిఎం ఎస్‌డిఎం హుస్సేన్, డివైపిఎం వంశీధర్, పాఠశాల హెడ్ మాస్టర్ ఎన్.సుందర్ రావు, ఉపాధ్యాయులు పి.రమేష్, నాంచారయ్య తదితరులున్నారు.



## భగీరథ ప్రయత్నం చేసిన పంచాయతీ కార్యదర్శి

**-హర్షం వ్యక్తం చేసిన నర్సాపూర్ గ్రామస్తులు**

ప్రభాతవార్త ఎలిగేడు:





వేసవిలో మంచినీటి కొరత లేకుండా ఓ భగీరథ ప్రయత్నం చేసిన ఎలిగేడు మండలం నర్సాపూర్ పంచాయతీ కార్యదర్శి లలిత చేసిన పనికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు 15 రోజుల ముందు కొత్త కుంట చెరువులో ఉపాధి హామీ పనులు నడుస్తూ చుక్క నీరు లేని కొత్త కుంట చెరువులోకి ఎస్సారెస్పీ నీరు ద్వారా నీరు నింపి వేసవిలో గ్రామానికి నీటి ఎద్దడి లేకుండా చేయడంలో మండలంలో ముందు వరుసలో ఉన్నారు ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎస్సారెస్పీ నీరు ద్వారా చెరువును నిండుకుండలా నింపడం వల్ల ఊట ద్వారా బావిలోకి నీరు చేరి ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందు లేకుండా చేయడంలో సఫలీకృతం అయ్యారు అధికారులు ఆదేశాలు ఇచ్చారో లేదో కానీ ప్రజల దాహార్తిని తీర్చడానికి ఒక గొప్ప భగీరథ ప్రయత్నం చేయడంపై గ్రామస్తులు కార్యదర్శి లలితను అభినందిస్తున్నారు

# పెద్దపల్లి వార్త



## బిజెపి ఆధ్వర్యంలో సహపంక్తి భోజనం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పట్టణంలోని సుభాష్ నగర్‌లో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో సహపంక్తి భోజన కార్యక్రమము ఏర్పా టు చేస్తున్నట్లు బిజెపి నాయకుడు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు . ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని సుభా ష్ నగర్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి సందర్శించారు. కాలనీలో ఇంటింటికి తిరిగారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి నాయకులు కడారి అశోక్ రావు, కూకట్ల నాగరాజు, సౌదరి మహేందర్, మల్లారెడ్డి, రంజిత్ రెడ్డి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. హెడ్మాస్టర్ నోయెల్ జోసెఫ్ అధ్యక్షతన ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, హెడ్ మిసెస్ ఆశా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత కల్చరల్ ఆక్టివిటీస్ నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమాల అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టా ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ను ప్రారంభించిన ప్రిన్సిపల్ టి.విశ్వ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలియజేశారు.పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని ఇంటింటా ప్రచారం చేసిన కళాశాల ప్రిన్సిపల్ ప్రభుత్వ కళాశాలలో సరి అయిన వసతులతో కూడిన విద్యను అందిస్తున్నామని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలియజేశారు.అడ్మిషన్ల కొరకై తమ కళాశాలలో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు నష్టం వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తెలంగాణలో భారీ వర్షాలు ఉన్నాయని ఒకవైపు వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికీ కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న ధాన్యాన్ని తడవకుండా తాడిపత్రిలు సమకూర్చకపోవడం౦ ౖతాంగం పట్ల ప్రభుత్వ నిరక్ష్యాన్లికి తార్కాణమని అన్నారుఈ మేరకు ఆయన కరీంనగర్ జిల్లా కలెక్టర్ కుతక్షణం కొనుగోలు కేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని, హమాలీలు, గోనే సంచులు, సుతిలి మరియు రవాణా ఏర్పాటు చేసేలా అధికార యంత్రాంగాన్ని ఆదేశించాలని , ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం పంట కోతల సీజన్లో అకాల వర్షాలు కురుస్తూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మొక్కజొన్నలు తడుస్తున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగానికి చీమకుట్టినట్టైనా లేదని ఏ రోజు కూడా ముందు జాగ్రత్తలు తీసుకున్న పాపాన పోలేదని అధికార పార్టీ మంత్రులు గానీ, శాసనసభ్యులుగాని జిల్లా అధికార యంత్రాంగం ను హెచ్చరించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిస్తే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.

## పోషక పదార్థాలు లోపిస్తే అనారోగ్యం సిద్ధిస్తుంది

**మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన**

**చొప్పదండి ప్రభాతవార్త:**


గర్భిణీ స్త్రీలు కిశోర బాలికలు తీసుకొని ఆహారంలో పోషక లోపాలు సంభవిస్తే అనారోగ్యం సిద్ధిస్తుందని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన ఐసిడిఎస్ గంగాధర ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగర రాణి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు కిషోర్ బాలికలకు హెచ్.బి పరీక్షలు నిర్వహించి న నంతరం వారికి అవగాహన కల్పించారు పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు గర్భిణీ స్త్రీలు వైద్యులు సూచించిన సూచనలు తప్పక పాటించాలని కోరారు కిషోర్ బాలికలు తప్పకుండా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని



సేవించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సి హెచ్ ఓ వెంకటస్వామి ఐసిడిఎస్ సూపర్వైజర్ శశి కిరణ్ మై ఏఎంఎం నల్లల పుష్పలత ఐ సి పి సి కవిత పలువురు అంగన్వాడి ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు పోషణ అభియాన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## పలు గ్రామాల్లో ఆరోగ్య పోషణ దినోత్సవాలు

**మల్యాల , ప్రభాతవార్త:**



పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మల్యాల మండలంలోని తక్కలపల్లి, మానాల, తాటిపల్లి, సర్వపూర్, బలవంతపూర్, కొంపల్లి, మేడం ప ల్లి, ముత్యంపేట , కొండగట్టు లో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య దినోత్సవాలను నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీలు కేశవరావు బాలికలకు పోషక విలువలు కలిగిన ఆహారంపై అవగాహన కల్పించారు, అంతేకాకుండా గర్భిణీలలో, చిన్నారులకు పరిశుభ్రత, రక్తహీనత, పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలపై వివరించారు, కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి ్ర, సూపర్వైజర్ పవిత్ర, అంగన్వాడి టీచర్ లు కటకం రజిత, మమత,బాబాయి పాల్గొన్నారు.

## హనుమాన్ చిన్న జయంతికి ఉత్సవ కమిటీ ఏర్పాటు


**మల్యాల, ప్రభాతవార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 11 నుండి 13 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతోత్సవాలకు భక్తులకు తగిన ఏర్పాట్లతో పాటు ఉత్సవాలను విజయవంతం చేసేందుకు గాను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు 12 మంది తో కలిసిన ఉత్సవ కమిటీని ఎండోమెంట్ కమిషనర్ నియమించారు, ఈ మేరకు చొప్పదండి మండలానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ మరో పదకొండు మంది సభ్యులతో కూడిన ఉత్సవ కమిటీని నియమించగా, ఈ మేరకు వారు గురువారం శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు, హనుమాన్ జయంతికి వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేసి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, తమకు ఈ అవకాశం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వారు కృతజ్ఞతలు తెలిపారు,

## క్రీడాకారిణికి తుడి లచ్చన్న ఆర్థిక చేయూత

**రామడుగు ప్రభాతవార్త:**



రామడుగు మండల పరిధిలోని మరిగడ్డ గ్రామానికి చెందిన క్రీడాకారిణి కిఆర్థిక చేయూతను అందించి తుడి లచ్చన్న మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు మర్రిగడ్డ గ్రామానికి చెందిన తుడి సిరి చందన జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనేందుకు ప్రవేశ రుసుము లేకపోవడంతో వారు తుది లచ్చన్నను సంప్రదించారు ఆయన మానవత్వంతో స్పందించి పదివేల నగదును ప్రవేశ రుసుము కోసం అందజేశారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో తుడి లచ్చన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి మండల పరిధిలోని కాట్నంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల శాఖ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలోని కొండగట్టు లోని ఆంజనేయ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్గా నియామకం తయారు ఈ మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిన్న జయంతి నుండి పెద్ద జయంతి వరకు నిర్వహించే ఉత్సవాలకు ఉత్సవ కమిటీ చైర్మన్ గా నియామకం చేశారు ఈ సందర్భంగా బుధవారం కొండగట్టు ఆలయంలో ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఉచ్చా కమిటీ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేశారు మండలంలోని పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## టిబి పేషెంట్లకు కిట్ల పంపిణీ

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత ఆరోగ్య కేంద్రంలో పలువురు టీ బి పేషెంట్లకు ప్రభుత్వం సరఫరా చేసిన కిట్లను పంపిణీ చేశారు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వారికి పలు సూచనలు అందిస్తూ వారి సేవలను అందిస్తున్నారు ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ శ్రీదేవి సూపర్వైజర్ జాకీర్ హుస్సేన్ పలువురు ఆసుపత్రి సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు ఆటో డీ

### ప్రమాదం వల్ల బయటపడ్డ జిలటన్ స్టిక్స్ అక్రమ రవాణా

**గంగాధర.. ప్రభాతవార్త:**





కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ లో ఆటో ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది కరీంనగర్ వైపు నుండి జగిత్యాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు జగిత్యాల వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆటో మధురానగర్ ఎత్తుబోడ ప్రాంతం వద్ద ఢికొనగ ఆర్టీసీ ముందు భాగం లో డామేజ్ అయ్యింది ఆటో డ్రైవర్ అక్కడ నుండి పారిపోయినాడు బస్ డ్రైవర్ మెరుగు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగింది. తదుపరి విచారణలో భాగంగా ఆటో ని తనికి చేయగా ఆటోలో ఒక కాటన్ బాక్సో 200 జిలిటన్ స్టిక్స్ మరియు రెండు సంచులలో మరో 200 జిలెటిన్ స్టిక్స్ మొత్తం 400 జిలెటిన్ స్టిక్స్ ఉన్నాయి వీటి విలువ సుమారు 8,000 రూపాయలు మరియు వీటితో పాటు ఒక డీ కార్డ్ వైర్ బండిల్ ఉన్నది దీని విలువ సుమారు 4,500 రూపాయలు పై మొత్తం ప్రేలుడు పదార్థాల విలువ 12,500 రూపాయలు. అక్రమంగా అజాగ్రత్తగా ఎటువంటి అనుమతులు లేకుండా తర్లిస్తున్న గుర్తు తెలియని ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని పై పదార్థాలను స్వాధీనపర్చుకోవడం జరిగింది ఇవి ఎక్కడనుండి వస్తున్నాయి ఎక్కడికి చేరవేస్తున్నారు దీనిలో ఎవరెవరు ఉన్నారు అనే విషయాల దిశగా దర్యాప్తు కొనసాగుతున్నది.

## ఆదర్శ విద్యార్థికి గణిత ఒలంపియాడ్‌లో జిల్లా మొదటి స్థానం

**చొప్పదండి ప్రభాత వార్త:**



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత ఒలంపియాడ్ హమ్మింగ్ బర్డ్ గణిత విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకున్నామని పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ తెలిపారు ఈ మేరకు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి అ ర్ప సిద్దిక జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి విద్యార్థిని అభినందించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ మాట్లాడుతూ తమ ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు

## ఆర్థిక సహాయం అందజేసిన సామాజికవేత్త తుడి లచ్చన్న

**గంగాధర..ప్రభాత వార్త:**

గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఓగ్గరి ప్రశాంత్ ఇటీవల కరెంటు షాక్ తో మరణించగా వారి కుటుంబాన్ని సభ్యులను చొప్పదండి నియోజకవర్గం సామాజికవేత్త తుడి లచ్చన్న పరామర్శించి వారి కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో డీసీఎంఎస్, ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని అన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది .కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా అదనపు సెంటర్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు రూ.10,000 పరిహారం చెల్లించామని గుర్తు చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ పై బీజేపీ రాజకీయం చేస్తుంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంలోని పథకాలు ఎందుకు అమలు చేయడం లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పై బిజెపి వారు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.. కొందరు ఫ్లెక్సీలు కట్టి మేం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు, తెలంగారాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఇలాంటి పథకాలను తమ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. రుద్రంగి మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో శ్రీలత, ఏవో ప్రియదర్శిని, ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, నాయకులు గండి నారాయణ, గడ్డం శ్రీనివాస్, సామ మోహన్ రెడ్డి, తర్రె లింగం, ఎర్రం గంగనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా రామాలయం బ్రహ్మోత్సవాలు

- అహోబిలం స్వామిజీ చేతుల మీదుగా కల్యాణ తంతు
- రామాలయంకు తరలివచ్చిన భక్తజన సందోహం

కొనరావుపేట, ప్రభాతవార్త.




కొనరావుపేట మండలంలోని మల్కపేట రామాలయంలో గురువారం కన్నుల పండుగగా బ్రహ్మోత్సవాలు జరిగాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా అహోబిలం జీయర్ స్వామి చేతుల మీదుగా ఆలయంలో స్వామివారి కల్యాణ తంతును కనుల విందుగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుల వేద మంత్రాల సాక్షిగా విశ్వావసు సంవత్సరం ఉదయం 11:05 నిమిషాలకు ఎంతో చూడముచ్చటగా, అంగరంగ వైభవంగా స్వామి వారి కల్యాణం చేపట్టారు. చుట్టూ పక్కల గ్రామాల నుంచి వందలాదిగా భక్తజన సందోహం రామాలయంకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా భక్తుల రామనామ స్మరణతో ఆలయం మార్మోగింది. అహోబిలం జీయర్ స్వామి భక్తులకు రాముల వారి విశిష్టతను, ఆలయ నిర్మాణ విశిష్టతను తెలియజేస్తూ ఆలయ కట్టడం చాలా బ్రహ్మాండంగా ఉందని కొనియాడారు. నిర్మించిన రాతి కట్టడాలు ఎంతో కనువిందు చేస్తున్నాయని అన్నారు. ఈ కల్యాణ వేడుకకు ఆలయ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి చల్మెడ ఆనంద రావు, వారి కుటుంబ సభ్యులు చల్మెడ వెంకటేశ్వర రావు, బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. కల్యాణ వేడుకలో సెస్ చైర్మన్ చిక్కల రామారావు, మాజీ జడ్పి వైస్ చైర్మన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, సెస్ డైరెక్టర్లు, వేములవాడ పట్టణ మాజీ కౌన్సెలర్లు, అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు, హనుమాన్ దీక్షా స్వాములు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కరించిన ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రంలో గత సీజన్‌లో ఐకెపి సెంటర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించేందుకు వచ్చిన సమయంలో కొనుగోలు కేంద్రంలో లైట్లు లేక రాత్రి పూట గురవుతున్న ఇబ్బందులను రైతులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో ఆయన అధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేసేందుకు నిధులను మంజూరు చేశారు. నిధులు మంజూరు అయినప్పటికీ పనులు పూర్తి కాలేదని తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు రోజులలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో గురువారం అధికారులు పనులు పూర్తి చేశారు. సమస్య తెలుసుకొని, నిధులు మంజూరు చేసి, పనులు



పూర్తి చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా మండల రైతులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.


# వార్త కథనానికి స్పందన

### అంబులెన్స్ మరమ్మత్తులకు చర్యలు

### జిల్లా వైద్యాధికారి రజిత

చందుర్తి ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిమ ఫౌండేషన్ వారు అందజేసిన అంబులెన్స్ కు మరమ్మత్తులు చేసుటకు చర్యలు చేపడతామని జిల్లా వైద్యాధికారిని రజిత తెలిపారు, అంబులెన్స్ ఇచ్చి మూడేళ్లు... వినియోగానికి ఎన్నేళ్లు అనే వార్త కథనం వార్త దినపత్రిక లో ఈనెల 10వ తేదీన వార్త



ప్రచురణా కాగా స్పందించిన జిల్లా వైద్యాధికారి అంబులెన్స్ మరమ్మతు లకు చర్యలు చేపడుతామని తెలిపారు, ప్రజా ఆరోగ్యం కోసం అంబులెన్స్ కు మరమ్మత్తులు చేపట్టి వినియోగం లోకి తెస్తామన్నారు. ప్రస్తుతం చందుర్తి ఆసుపత్రిలో 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాగండ్ల భూమేష్ గురువారం ప్రారంభించారు. దేశంలోనే రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టయ్య, మల్లయ్య, సతీష్, జశ్వంత్ తదితరులున్నారు.




# రాష్ట్ర యవనికపై బండపల్లి

-సుస్థిర అభివృద్ధి సాధనలో ప్రత్యేక గుర్తింపు

-రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు, జిల్లాలో మొదటి స్థానం

చందుర్తి ,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



ఒకప్పుడు నక్సలైట్ల అలజడితో కల్లోలిత ప్రాంతమైన చందుర్తి మండలం బండపల్లి గ్రామం నేడు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది. మారుమూల ప్రాంతం, ఆపై అభివృద్ధికి దూరంగా ఉండగా నేడ పరిస్థితి భిన్నమైంది. గ్రామస్తుల సహకారం, గ్రామపంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి పక్క ప్రణాళికతో, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో సఫలీకృతమైంది. 2022-2023 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పురోగతిలో రాష్ట్రస్థాయిలో పదవ స్థానం లో నిలవగా, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం. సుమారు తొమ్మిది ప్రామాణిక అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బండపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేకతను సాధించుకుంది, గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్యం, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, ఇంకుడు గుంతల నిర్మాణం తో పాటు పలు అంశాలలో నిర్వహణ సక్రమంగా ఉండటంతో పాటు వీటిని ఆన్ లైన్ లో నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించడంతో రాష్ట్రస్థాయిలో నిలిచింది, గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో ప్రదీప్ అప్పటి బండపల్లి పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో పురోగతి సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కొండ దేవయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన మున్నూరు కాపులు

రుద్రంగి ప్రభాత వార్త:



ఈనెల 13వ తేదీన జరిగే మున్నూరు కాపు సింహగర్జన సభను బహిష్కరిస్తున్నట్టు రుద్రంగి మండల మున్నూరుకాపు సంఘ సభ్యులు ప్రకటించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ. మున్నూరు కాపు కులాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. మున్నూరుకాపు వ్యక్తిగా కాకుండా బిఆరెస్ పార్టీ నాయకుడిగా కొండ దేవయ్య మాట్లాడడం సరికాదని అన్నారు. మున్నూరు కాపు సంఘానికి, కుల బాంధవులకు ఏం చేశారో చెప్పాలని కొండ దేవయ్యను ప్రశ్నించారు. పదవి మీద వ్యామోహంతో కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయంగా ఎదగాలని చూడడం సరికాదని, దానికి కుల సభ్యులుగా మా సహకారం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు, మున్నూరుకాపు సంగం అధ్యక్షుడు తుం జలపతి, చెలుకల గంగధర్, కంటే నర్సయ్య, ఇప్ప నరేష్, పుప్ఫల గంగధర్, తూం రాజం, సనా రెడ్డి, జక్కు గంగధర్, శ్రీరాములు రాజా నర్సయ్య, కొల లచ్చిరెడ్డి, బొమ్మేన మల్లేశం, ఆకుల గంగారాం, దరిపెల్లి లింగారెడ్డి, ఎర్రం రాజలింగం తదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థుల తమ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

విద్యార్థులు తమ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని శ్రీవాణి విద్యాసంస్థల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక్ అన్నారు. గత ఏడు రోజులుగా మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ క్యాంపస్ ప్లేస్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండ్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకునే దశలో జాబ్ స్కిల్స్ పెంపొందించుకొని డిగ్రీ పూర్తయ్యేలోపు జాబ్ పొందేటట్లు తయారు కావాలన్నారు. మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి పవిత్ర మాట్లాడుతూ విద్యార్థులకు గత వారం రోజులుగా మా సంస్థ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ సంబంధించి ట్రైనింగ్ ప్రోగ్రామ్ పూర్తయిందని, ఈనెల చివరలో పెద్ద ఎత్తున మల్టీ నేషనల్ కంపెనీల ను శ్రీవాణి కళాశాలకు తీసుకొచ్చి మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులకు ట్రైనింగ్



సర్టిఫికెట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ ,ప్లేస్మెంట్ ఆఫీసర్ సంతోష్, అధ్యాపక బృందం,, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన

రామగిరి-ప్రభాతవార్త:



తమ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మండలంలోని సెంటినరీ కాలనీలోని జేఎన్‌టీయూహెచ్ కళాశాలలో విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. గత మూడురోజులుగా విధులు బహిష్కరిస్తున్న వారు మాట్లాడుతూ నిరసన తెలుపుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించడం అన్యాయమని పోలీసుల చర్యను ఖండించారు. జీఓ 21ని రద్దు చేయాలని, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రతతో కూడిన బేసిక్, హెచ్ఆర్ఏ, డీఏ 3 శాతం ఇంక్రీమెంట్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసి నాయకులు, సమన్వయ కర్తలు, వివిధ విభాగాల కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకే పాదయాత్ర

నప్రభ్రాత వార్త కోనరావుపేట:



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకోవాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. గురువారం మండలంలోని కొలనూర్, రామన్నపేట గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో బాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికై 100సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాటాలను ప్రజలకు వివరిస్తూ, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకోవాలని ప్రజలకు పిలుపునిస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నా మన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను పౌరులకు అందకుండా చేస్తుం దన్నారు. ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డి రెండు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం కేటాయించి అసెంబ్లీలో పాస్ చేయించడం గొప్ప విషయమన్నారు. ఎస్సీల వర్గీకరణ సాహసోపేతమైన నిర్ణయమన్నారు. చ్చారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 !! రిజర్వేషన్ పెంచడం కోసం అసెంబ్లీ లో తీర్మానించడం, వర్గీకరణ తీర్మానం కూడా ఆమోదించడం చాలా గొప్ప నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చేర్మెన్ ప్రభాకర్, డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టె రుక్మిణి. నాలుక సత్యం, కర్రోళ్ల భాస్కర్, వీరవేణి తిరుపతి, నూగూరి గణేష్, గ్రామ అధ్యక్షులు కమలాకర్, ఎర్ర ఆగేష్, స్వామి, శ్రీనివాస్, దేవరాజు, జిల్లా నాయకులు, గ్రామ నాయకులు మాజీ సర్పంచులు. ఎంపీటీసీ లు వివిధ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ క్రీయాశీల సమావేశం

రామగిరి-ప్రభాతవార్త:



రామగిరి మండలంలో బిజేపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో బుధవారం బీజేపి క్రీయాశీల సమావేశం మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేయాడానికి రాష్ట్ర కమిటీ సూచనల మేరకు మండలంలోని ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణలో రాబోయేది బీజేపి ప్రభుత్వమని ఇతర పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన భయపడవద్దని కార్యకర్తలందరికి బిజెపి పార్టి అండగా ఉంటుందని కార్యకర్తల్లో ధైర్యం నింపారు. ఎవరైతే పార్టీ కోసం కష్టపడతారో రేపటి రోజున వాళ్ళకు తగిన గుర్తింపు లభిస్తుందని అలాగే ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి గ్రామాన బిజేపి ప్రభుత్వం అవలంభిస్తున్న పథకాల గురించి ప్రచారం చేయాలని కష్టపడ్డ కార్యకర్తను గుర్తించడమే మా లక్ష్యం అని కార్యకర్తల్లో జోష్ నింపారు. కార్యక్రమంలో తొట్ల రాజు, రొడ్డ వరలక్ష్మి, కొత్త కమలాకర్, సంపత్, శివ, మహేష్, రంజిత్, నాగరాజు రమణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

**25 లక్షల విలువగల 286.570 గ్రాములు(28.6 తులాలు) బంగారు ఆభరణాలు స్వాదీనం.**

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




వేసవి కాలంలో జరిగే దొంగతనాలపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి కేటాయించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూదొంగతనాలు చేసిన నేరస్థుడు బక్క శెట్టి కొమరయ్య రేగుల అజయ్ కుమార్ తండ్రి: కొమరయ్య, వయస్సు: 53 సంవత్సరాలు, కులము: ముదిరాజ్, నివాసము: తిలక్ నగర్ ,మంచిర్యాల టౌన్, స్వస్థలము: రాజారం గ్రామం మల్యాల మండలం జగిత్యాల జిల్లా, వృత్తి: దొంగతనాలు చేయడం. ఇతను మొదటగా హైదరాబాద్ లోని కోటి లో గల కింగ్ లారీ ట్రాన్స్పోర్ట్ లో పనిచేసి అతని యజమాని జీతం ఇవ్వడం లేదని మొట్టమొదటగా లారీలోని పాటలు పాడె డెక్కును దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలుకు వెళ్లి వచ్చినాడు. మరల హైదరాబాద్ లో పలు దొంగతనాలు చేసి పోలీసువారికి దొరికి చంచల్ గుడా జైలుకు వెళ్లి వచ్చినాడు బయటకు వచ్చిన తర్వాత



దొంగతనాన్ని తన వృత్తిగా ఎంచుకొని వివిధ ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినాడు. 20182021 వరకు వరంగల్ సెంటర్ జైల్లో ఉండి వచ్చినాడు ఇట్టి నేరస్థుడు ఇప్పటి వరకు 25 దొంగతనాల కు చేయ్నడ జరిగింది. జగిత్యాల పట్టణం లో ని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసి తేదీ 09042025 రోజున జగిత్యాల పట్టణ పోలీస్ వారు కొత్త బస్టాండ్ లో చౌరస్తా ఏరియాలో వాహన తనిఖీ చేస్తుండగా సమయం 06:00 గంటలకు అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న నెరస్తున్ని పట్టుకుని విచారించగా అతని వద్ద బంగారు నగలు పట్టుబడగా పంచుల సమక్షం లో పూర్తి విచారణ చేసి అనంతరం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనైనది. నేరస్థుడు ప్రత్యేకించి దొంగతనాలు చేయడానికి అతని వద్ద ఎలాంటి వస్తువులను తీసుకునిపోడు అతిగా మద్యం తాగి దొంగతనానికి వెళ్ళిన ప్రాంతంలో దొరికిన వస్తువులతోనే తలుపుల యొక్క తాళాలు గొల్లంలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతుంటాడు. జిల్లా లో నేరస్థుడు తేదీ:28032025 రోజున అరవిందనగర్, జగిత్యాల వద్ద తేదీ:1603 2024 రోజున హనుమాన్ వాడ జగిత్యాల వద్ద తేదీ:18012025 రోజున పురాణిపేట జగిత్యాల వద్ద తేదీ:16022025 రోజున గణేష్ నగర్ జగిత్యాల వద్ద తేదీ:23022025 రోజున పద్మనగర్, జగిత్యాల వద్ద తేదీ:07032025 రోజున గోవిందుపల్లి, జగిత్యాల వద్ద తేదీ:1803 2025 రోజున కృష్ణనగర్, జగిత్యాల లో ఇలా పలు దొంగతనలకు పాల్పడి బంగారు ఆభరణాలు మరియు నగదు ఎత్తుకెళ్లినాడు. పైన తెలిపిన అన్ని కేసులలో రికవరీ అయిన మొత్తం బంగారం 286.570 గ్రాములు(28.6 తులాలు) విలువ అందాద 25,00,000/ . ఇట్టి దొంగను పట్టుకొని అతని వద్ద నుండి దొంగ సొత్తును రికవరీ చేయడానికి ప్రతిభ కనబరిచిన జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ ఎస్ఐ లు కిరణ్, గీత గార్లు, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ లు విశాల్, జీవన్, మల్లేష్ ,గంగాధర్, సంతోష్, రాజిరెడ్డి, గార్లను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ రివార్డు అందజేసి అభినందించారు

## వైభవంగా పంచముఖ నాగ శివలింగ ప్రతిష్ట

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని వాగుగడ్డ హనుమాన్ దేవాల యంలో శ్రీ పంచముఖ నాగ శివలింగ ప్రతిష్ట గురువారం వైభ వంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పేద పండితులు ఘనంగా శివలింగ ప్రతిష్ట నిర్వహిం చారు. అనంతరం భక్తు లకు అన్న దాన నిర్వహిం చారు.

## క్షణికావేశంలో పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన తాళ్ల తిరుపతి 47 సంవత్సరాలు గౌడ కులానికి చెందిన వ్యక్తి మద్యానికి బానసై తాగడం మానలేకపోవడంతో క్షణికావేశంలో 06042025 రోజున పురుగుల మందు త్రాగడంతో చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం రోజున మరణించాడు మృతుని భార్య తాళ్ళ లత ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## 50కిలోల బియ్యం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



స్థానిక లెనిన్ నగర్‌కు చెందిన ఒరుగంటి రాజమ్మ అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె పెద్ద కర్మ కార్యక్రమానికై కుటుం బానికి విహెచ్ఆర్ ఫౌండే షన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యాన్ని ఫౌండేషన్ సభ్యులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## పాఠశాల అభివృద్ధి పనుల సహాయక దాతలను సన్మానించిన పాఠశాల బృందం

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని గుల్లకోట కోడిపుంజులపల్లి ప్రభుత్వ ప్రాథమిక,అంగన్వాడి పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుఉన్నతి కోసం పాఠశాల అభివృద్ధి పనులకు పలు రకాలుగా ఆర్థిక సాయం చేసిన సహాయక దాత విద్యాభిమాని, జల్లెల్ల కిరణ్ ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్ళగా, ఉన్నా ఉరికి, పాఠశాలకు ఏదో చేయాలని సంకల్పించి, పాఠశాల అభివృద్ధికి నిర్వాహణకు ,ఆర్థికంగా చేయూత నిచ్చిన సందర్భంగా వారి తల్లిదండ్రులు జల్లెళ్ల పద్మ కొమరయ్యకు పాఠశాల యంత్రాంగం ఘనంగా సన్మానించింది. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రామచంద్రం హాజరై, వారు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు పాఠశాల యంత్రాంగం, తీవ్ర కృషి చేస్తోంది. అందులో భాగంగా పాఠశాలలో సహాయక దాతల సహకారంతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం హర్షణీయమని సందర్భంగా తెలిపారు, అనంతరం దాతలకు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ లకు, మండల విద్యాధికారి రామచంద్రం, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయురాలు అరుణ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు పుష్పలత, అంగన్వాడి సహాయకురాలు శ్యామల, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఘనంగా సన్మానించారు, అనంతరం పాఠశాల బృందం , మండల విద్యాధికారి రామచంద్రం కు గ్రామ పంచాయతీ కార్యదర్శి కి శ్రీనివాస రావుకి,



మాజీ విద్యా కమిటీ చైర్మన్ లకు పాఠశాల అభివృద్ధికి పూనుకున్న యువతను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గుండ గంగయ్య,జక్కుల స్వామి,మూల శ్రీనివాస్ గర్వందుల అంజి, గర్వంద మల్లేశం జలెల్ల రాజు జల్లెల స్వామి యువత, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ఏ జెండాగా పనిచేస్తా

### టి యు డబ్ల్యూ జె(ఐజేయు) జిల్లా అధ్యక్ష అభ్యర్థి బండ స్వామి

గొల్లపల్లి ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలోని ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తానని జగిత్యాల జిల్లా అధ్యక్ష అభ్యర్థి ఆయన బండ స్వామి అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా గొల్లపల్లి మండల జర్నలిస్టులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా టి యు డబ్ల్యూ జే (ఐజేయు) తొలి ప్రధాన కార్యదర్శి .. ప్రస్తుత జగిత్యాల జిల్లా అధ్యక్ష అభ్యర్థి ఆయన బండ స్వామి (నమస్తే తెలంగాణ రిపోర్టర్) మాట్లాడుతూ.. జర్నలిస్టు లకు విద్య ,వైద్య, మండల కేంద్రంలో స్థానిక జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధుల సహకారం తో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తా. .. జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలో 50 శాతం రాయితీ ఇచ్చేలా జిల్లా అధికారులతో పాటు, ప్రజా ప్రతినిధుల సహకారంతో మాట్లాడి కృషి చేస్తానని, అలాగే వైద్య ,ఆరోగ్య సేవల విషయంలో జిల్లా కేంద్రంలో లోని (లీతి)డాక్టర్స్ తో మాట్లాడి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అత్యవసర వైద్యం అందేలా కృషి. ప్రతి జర్నలిస్టుకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం, రాష్ట్ర నాయకత్వం తో కలిసి జర్నలిస్టుల నివేశన స్థలాల కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. మార్పు కోసం ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గందే వేణు, ముస్కు కర్ణాకర్ రెడ్డి, బొమ్మెన కుమార్, బుర్ర మహేష్,గట్ల శ్రీధర్, చౌటపల్లి తిరుపతి, అంకం భూమయ్య,మద్దెల గోవర్దన్, కాజ మియా, జంగిలి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో దీపోత్సవం

### ఏకాంతసేవ

గొల్లపల్లి ప్రభాతవార్త :



శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం లో మహిళల చే దీపోతవం నిర్వహించారు,రాత్రి ఏకాంత సేవతో ఉత్సవాలు ముగిశాయి.శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు చివరి రోజున సాయంకాలం మహిళలచే దీపోత్సవం నిర్వహించారు మహిళలు ఆలయం లో దీపాలతో ఓంకారం,శంకు ,చక్రాలను వేసి దీపాలను అలంకరిం చారు.గురువారం రాత్రి స్వామివారి ఏకాంత సేవతో శ్రీరామనవమి ఉత్సవాలు ముగిశాయి. ఐదు రోజులపాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సహకారం అందించిన దాతలు,గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు, కుల సంఘాల కమిటీ సభ్యులు, గ్రామస్తులకు ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య ధన్యవాదాలు తెలిపారు.

## పలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విప్‌కు వినతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని శాలపల్లి గ్రామ అనుబంధ గ్రామమైన అడప పల్లిలో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ధర్మపురి క్యాంపు కార్యాలయంలో అడప పల్లి గ్రామస్తులు గురువారం వినతిపత్రం సమర్పించారు. మార్కెట్ యార్డులో లైటింగ్ ఏర్పాటు చేయడం, అడపపల్లి శాలపల్లి బ్రిడ్జి , రంగదా ము ని పల్లె అడపల్లె రోడ్డు గురించి గ్రామంలోని పలు సమస్యలను విప్పు కి వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో నాయకులు పూసాల , తిరుపతి సింగిల్ విండో డైరెక్టర్ అరుప తిరుపతి, శాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు రమేష్, గ్రామ నాయకులు సురేష్ లింగయ్య పచ్చబోయి జలపతి, చంద్రయ్య ,నవీన్ రైతులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాల పై మూడపల్లి లో కళా ప్రదర్శన

చందుర్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



ప్రభుత్వ పథకాలపై చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో కళా ప్రదర్శన ఇచ్చారు. ఎండ తీవ్రత, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆట, పాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు, అలాగే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు, పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచార, సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో. కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వేములవాడలో చాయి పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న చెన్నమనేని

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు వేములవాడ పట్టణంలో చాయి పే చర్చ కార్యక్రమంలో వేములవాడ పట్టణ నూతన కమిటీ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. పార్టీ అభ్యున్నతికి మీరందరూ కృషి చేయాలని ఆదేశించారు. జరిగింది అలాగే నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ తో పాటు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు..

## గో రక్ష సదస్సు ను విజయవంతం చెయ్యాలి

### రాష్ట్ర గోరక్షా ప్రముఖ్ ఇసంపెల్లి వెంకన్న

గొల్లపల్లి ప్రభాతవార్త :



ఈ నెల 20 వ తేదీన గొల్లపల్లి మండల కేంద్రం లో నిర్వహించే గోరక్ష కార్యకర్తల సమావేశం, గో ఆధారిత వ్యవసాయం పై యువ రైతుల అవగాహన సదస్సు ను విజయవంతం చేయాలని గోరక్ష రాష్ట్ర ప్రముఖ్ వెంకన్న ఆన్నారు.జిల్లా గోరక్ష సమావేశాన్ని గొల్లపల్లి మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గోరక్ష ప్రముఖ్ వెంకన్న హాజరయ్యారు. వెంకన్న మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన గొల్లపల్లి మండల కేంద్రంలో కరీంనగర్ విభాగ్ స్థాయి గోరక్ష కార్యకర్తల సమావేశం, గో ఆదారిత వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి గో వంశ రక్షణ పెంపొందించటానికి రైతులను ప్రోత్సహించేలా నిర్వహించే కార్యక్రమానికి అఖిలభారత గోరక్ష సహ ప్రముఖ్ శ్రీ ఆకారపు కేశవరాజు హాజరవుతారని తెలిపారు. ప్రతి రైతు ఒక ఆవును పెంచుకోవడం వల్ల గో వంశరక్షణ పెరుగుతుందని ప్రతి ఇంటిలో గో ఉత్పత్తులు వాడడం వల్ల గోరక్షణ చేసే వారికి ఆర్థికంగా లబ్ధి చేకూరడం జరుగుతుందని తద్వారా గోవులను పెంచుకునేలా ప్రోత్సహించిన వారమవుతామని అన్నారు. అనంతరం శ్రీ రాములవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, కార్యదర్శి గజం రాజు, జిల్లా గోరక్ష ప్రముఖ్ ఆడెపు నరేష్, మండల కార్యదర్శి ఆవుల వెంకటేష్, బజరంగ్దళ్ కన్వీనర్ ఎనగందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షంలో పరిశుభ్రతపై అవగాహన

గొల్లపల్లి ప్రభాతవార్త :



అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షంలో భాగంగా మండలంలోని ఇబ్రహీం నగర్, గొల్లపల్లి సెక్టర్ల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్లు జ్యోతి ,జానకి ఆద్వర్యం లో పరిశుభ్రతపై అవగాహన ,శిశువులలో ఇన్ఫెక్షన్లు నివారించడానికి తల్లులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కౌమార దశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు రక్తపరీక్ష శిబిరం, రక్తహీనత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, తల్లులు ,పిల్లలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు

జగిత్యాల టౌన్-ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని గణేష్ నగర్ అంగవ్వాడి కేంద్రం సూపర్వైజర్ స్వరూప రాశి అద్వర్ణంలో పోషణ పక్షోత్సవాల కార్యాక్రమం గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర బాలికలకు, తల్లలకు బాలింతలకు రక్తహీనత మరిము పరిసరాల పరిశుభ్రత, పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమదేవి, హారిక, ఆష వర్కర్, ఎ న్ మ లు పాల్గన్నారు ..

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**- 46 లక్షలతో నిర్మించిన నవ జాత శిశు కేంద్రం ప్రారంభం -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం ఐటిసిఎల్ సౌజన్యంతో 46 లక్షలతో పెద్దపల్లి జిల్లా మాతా శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నవ జాత శిశు కేంద్రం, 55 లక్షలతో ఏర్పాటు చేసిన 40 పడకల ప్రత్యేక వార్డు, 12 లక్షలతో కొనుగోలు చేసిన మెక్నాజెడ్ లాండ్రీలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఐటిసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద అందించిన 10 వార్మర్స్, 2 డబుల్ సర్వర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్, సక్షన్ అపారేటస్, బబ్ల్ సి పాప్, వెంటిలేటర్, పోర్టబుల్ ఎక్స్ రే వంటి పరికరాలతో నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు



చేశామని అన్నారు. నవ జాత శిశు కేంద్రం ఏర్పాటు చేసినందున ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య మరింత పెరిగేలా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చర్యలు తీసుకుంటున్నారని, రిస్క్ కేసులను, ప్రీ మెచ్యూర్డ్ ప్రసవాలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నారని కూడా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మనం తీసుకుంటున్న చర్యల కారణంగా అవుట్ పేషెంట్ సంఖ్య 700కు పెరిగిందని, మన దగ్గరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. కంటి శస్త్ర చికిత్సలు, దంత శస్త్ర చికిత్సలు, జనరల్ ఫిజియన్, ఆర్థో శస్త్ర చికిత్సలు పకడ్బందీగా నిర్వహించాలని, ఇన్ పేషెంట్ సేవలు మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. పెద్దపల్లి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం టిఫ్ఫా స్కానింగ్ అందుబాటులో ఉందని, దయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, డయాలసిస్ కేంద్రం ద్వారా రోజుకు 15 మంది లబ్ది పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగం చుకోవాలని అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులలో తమ డబ్బును వృధా చేసుకోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం శాసనసభ్యులు విజయ రామారావు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా లభిస్తున్నాయని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, మరియు అన్ని రకాల శస్త్ర చికిత్సలు, అన్ని రకాల పరీక్షలు మొదలగు సౌకర్యాలు ఈ జిల్లా ఆస్పత్రిలో నిర్వహించ బడుతున్నాయని ప్రజలు ఈ సౌకర్యాలను పూర్తిస్థాయిలో ప్రజలు, ఇప్పటినుండి నవజాత శిశువులకు కూడా అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వీటిని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. ధర్మపురి లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేషంట్లకు సంబంధించి రికార్డులను , ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. అలాగే ఆస్పత్రిలో లభించే వైద్య సేవల గురించి నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ విధి నిర్వహణలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఆస్పత్రి భవనం పైన నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డీఓ మధుసూదన్ ,స్థానిక తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో రవీందర్, డి సి హెచ్ ఎస్ రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్



స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు (సిరిసిల్ల 2, వేములవాడ 2) ఏర్పాటు చేస్తున్నామని, 995 మంది అభ్యర్థులు 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 1 సెంటర్ సిరిసిల్ల లో ఏర్పాటు చేస్తున్నామని, 264 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి జనార్దన్ రావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి , పోలీసు, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం

- **-సన్నాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం**
- **-పేదలంతా వినియోగించుకోవాలి**
- **-మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి**
- **- లబ్ధిదారు ఇంట్లో కలెక్టర్, ఎమ్మెల్యే భోజనం**

శంకరపట్నం, ప్రభాతవార్త:





దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం అమలు చేయడం విప్లవా త్మకమని మానకొండూర్ శాసనసభ్యులు కవ్వం పల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో గురువారం సన్న బియ్యం లబ్ధిదారుడు చలిగంటి గణేష్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతు న్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని, ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందించి తీరుతామని, పేద ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి వినూత్నంగా ఆలోచన చేసి సన్నబియ్యం పథకాన్ని అమలు చేయడంతో పేద ప్రజల మనసును దోచుకున్నారని పేర్కొ న్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, సన్నాలు ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్స హి స్తుందని తెలిపారు. రైతులు సన్నాల సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని, అందులో భాగమే సన్న బియ్యం పంపిణీ పథకమని తెలిపారు. జిల్లా ప్రజలంతా సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్న బియ్యం లబ్దిదారుడు చలిగంటి గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే, కలెక్టర్ కు తమ ఇంట్లో భోజనం వడ్డించడం వారితో పాటు భోజనం చేయడం చెప్పలేని ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ఇంతకుముందు ఆర్థికంగా ఉన్నవారు మాత్రమే తినే సన్నబియ్యం తమలాంటి పేదవారు తింటున్నారని తెలిపారు. ఇప్పుడు దుకాణాల్లో కొనుగోలు చేయకుండానే రేషన్ షాప్ ల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం అందించడం గొప్ప విషయమని అన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:

మంచినీటి సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్ , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన నూతన మంచినీటి ట్యాంకర్లను గురువారం ఆయన ప్రారంభించారు. అలాగే మునిసిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కమలాపూర్ గ్రామ సమీపన గల ఇందిరమ్మ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న బస్తీ దవాఖాన ,పిల్లల పార్కును సంద ర్శించి పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలకుల నిర్లక్ష్యం వల్లనే తలాపున గోదావరి ఉన్నప్పటికీ మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. మంచినీటి సమస్యలు ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో జిల్లా కలెక్టర్ తోపాటు సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారితో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు



## శేష వాహనంపై శ్రీరామచంద్రుని ఊరేగింపు

గంభీరావుపేట-ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో తొమ్మిది రోజులపాటు జరుగుతున్న సీతారామస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఐదవ రోజైనా గురువారం రాత్రి శ్రీరామచంద్రుని శేష వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. ముందుగా ఆలయంలో హోమము, బలిహరణం తదితర ప్రత్యేక పూజల అనంతరం ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని శేష వాహనంపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులు సమర్పించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. మరో ఐదు రోజులపాటు బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ను శుక్రవారం రాష్ట్ర జిల్లా ఇన్చార్జి మంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు రానున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం అపెరల్ పార్క్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పీ బి గితె మహేష్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ తో కలిసి మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మంత్రులు పార్కులోనే టెక్స్ పోర్ట్ యూనిట్ ను ప్రారంభిస్తారని వెల్లడించారు. మంత్రుల రాక సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను



ఆదేశించారు. కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలన్నారు ప్రభుత్వ విప్ వెంట సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రి రెడ్డి , పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్ ,గడ్డం నరసయ్య, జలగం ప్రవీణ్, బొప్ప దేవయ్య, ఎల్లప్ప అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పేదలకు సీఎంఆర్ఎఫ్ వరంలా మారిందన్నారు. పేద, బడుగుబలహీన వర్గాలకు అండగా ఉండి ఆదుకోవడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి రేవంత్ రెడ్డి సర్కార్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ చెక్కుల మంజూరు కి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి ఎల్లయ్య, నక్క సురేష్, తక్కల వేగం, పయ్యావుల మల్లేశం, కావటి బాల మల్లు, విడుదల దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## బహుజన టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షునిగా వనరాజు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



బహుజన టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షునిగా తెలు వనరాజు గురువారం నియావ ాకమయ్యారు. ప్రధాన కార్యదర్శిగా అడెపు సంపత్ కుమార్ లను నియమించినట్లు సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కుమ్మరి మల్లేశం తెలిపారు. వీరి నియమాంకం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్ హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా నియా మకమైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ బిటిఎఫ్ ను మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

.ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద లింగాపూ ర్, దాచారం, త ెనుగువానిపల్లే, సిరి కొండ, అనంతగిరి గ్రామాల్లో గురువారం వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చైతన్య, ప్రసాద్ లు ప్రారంభించారు. ఐకెపి ఆధ్వర్యంలో జరిగే కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఫరూక్, మండల వ్యవసాయ అధికారి సురేష్, ఎపిఎం వాణిశ్రీ, ఆర్ఐ సంతోష్ , కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అల్లెపు రజినీకాంత్, కేతిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతిరెడ్డి నవీన్ రెడ్డి, ఆయా గ్రామాల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి అన్నదాత విలవిల

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఆరుగాలము కష్టించి పండించిన రైతన్నలకు నిరాశ ఎదురవుతుంది. అకాల వర్షంతో రైతులు విల విలలాడుతున్నారు. గంభీ ాావుపే ట మండలం గజ సింగవరం, గోరంటాల, సముద్ర లింగాపుర్మ్ గ్రామాలలో గురువారం కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు విక్రయించడానికి తీసుకువచ్చిన ధాన్యము రాశులు తడిసి ముద్దలయ్యాయి. ధాన్యంపు రాశుల చుట్టూ వర్షపు నీరు ఏరులై పారింది. ముందస్తుగా వేసిన పంట పొలాలు కోతకు వచ్చి పలువురు రైతులు విక్రయించడానికి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురాగా అకాలం వర్షంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యం తో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యపు రాశుల చుట్టూ నిలిచిన నీటిని ఎత్తివేయడానికి రైతులు నానా అవస్థలు పడ్డారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యము కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేశారు.

## రెడ్డి సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు అంజి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నేత మనోహర్ రెడ్డి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త



.రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు కూర అంజిరెడ్డి తండ్రి కూర రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తంగళ్ళపల్లి మం డలం బద్దెనపల్లిలో వేవ ులవాడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మనోహర్ రెడ్డి వెంట కొలిపాక నర్సయ్య, ముత్త మహేష్, వెంకట్, సాయి తదితరులున్నారు.

## ఈ నెల 19 నుండి గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె

### ఎంపిడిఓ కు సమ్మె నోటిస్ అందజేసిన కార్మికులు

వీర్నపల్లి ప్రభాత వార్త //



వీర్నపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్ యూనియన్ సీఐటీయూ అధ్వర్యంలో గ్రామ పంచాయతి కార్మికులు సమస్యల పరిష్కారం కొరకై ఈ నెల 19 నుంచి సమ్మె చేపడుతామని మండల ఇంచార్జి ఎంపీడీఓ అబ్దుల్ వాజిద్ కు గురువారం రోజు సమ్మె నోటీసు అందించారు ఈ సందర్భంగా సీఐటియు జిల్లా నాయకులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ట్రెజర్ లో 2025 జూలై నుంచి డిసెంబర్ వరకు బకాయి వేతనాలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు కార్మిక సమస్యలు పరిష్కారనీకై రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్ళుతామని అన్నారు ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు న్యాత నర్సయ్య, కార్యదర్శి వినీత్, నాయకులు నర్సవ్వ, పూజా నాగేష్, శ్రీను, సురేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## వీర్నపల్లి పి ఎం శ్రీ ఎంపిపిఎస్ పాఠశాలలో వార్షిక సంబరాలు

వీర్నపల్లి ప్రభాత వార్త //



మండల కేంద్రంలోని పి ఎం శ్రీ ఎంపిపిఎస్ పాఠశాలలో గురువారం రోజు పాఠశాల వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమలు ఆటపాఠాలు నృత్యాలు, నాటకాలు వినోద కార్యక్రమలు చూపారులను అలరించాయి, కార్యక్రమనికి ఏ ఎం సి వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, సెస్ డైరెక్టర్ మల్లేశం, మాజీ ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్, ఎం ఇ ఓ టీ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు ఎం ఉదయలక్ష్మి ్మ, ఉపాధ్యాయులు లావణ్య, రజిత, ప్రవీణ, మోనిక, మనోజ్ ఉన్నారు

## వడ గండ్ల వానతో తీవ్ర నష్టం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములో బుధవారం అర్ధరాత్రి కురిసిన వడ గండ్ల వానతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండలములోని ఆయా గ్రామాల్లో కురిసిన అకాల వర్షానికి పాక్షి కంగా పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారి సురేషరెడ్డి పేర్కొన్నారు. అనంతగిరి గ్రామములో నష్ట పోయిన వరి పంటను పరిశీలించారు. దాదాపు 180 ఎకరాల వరి పంట వడ గండ్ల వానకు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. నష్టపోయిన రైతుల వివరాలు ప్రభుత్వానికి అందిస్తామన్నారు. నష్ట పోయిన వారికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని రైతులు కోరారు.



## అభాగ్యునికి.. ఆలయ ఫౌండేషన్ చేయూత

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం ప్రాంతానికి చెందిన శనిగరపు రాజయ్య దళిత అభాగ్యుడు చాలా కాలంగా అనారోగ్యానికి గురై కాళ్లు, చేతులు చచ్చుబడిపోవడంతో నరకయాతన పడుతున్నాడు. రాజయ్య ఆరోగ్య పరిస్థితిపై ధర్మారం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారపెల్లి భిక్షపతి, ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను సంప్రదించగా, రాజయ్య పరిస్థితిని గమనించిన గుణసాగర్ ఆలయ ఫౌండేషన్



వ్యవస్థాపకులు, మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ దృష్టికి తీసుకెళ్లగా, రాజయ్యకు ఖరీదైన వీల్‌చైర్‌ను హైద్రాబాద్ నుండి తెప్పించి, గురువారం గుణసాగర్ చేతుల మీదుగా రాజయ్యకు అందజేసారు. ఇప్పటికే హుజూరాబాద్ డివిజన్ పరిధిలో అనేక మందికి జైపూర్‌కు చెందిన కృత్రిమ కాళ్లు, చేతులు, వీల్ చైర్లతో పాటు నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యాలవైపు గత 10 సంవత్సరాలుగా చేయూతనిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్,ఆదిలాబాద్ జిల్లాల్లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు నిర్వర్తింగా కొనసాగుతున్నాయని గాదె గుణసాగర్ తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని అంతర్గం ప్రాంతంలో పుట్టి పెరిగిన పరికిపండ్ల నరహరి తన పుట్టి పెరిగిన జన్మభూమిపై మమకారంతో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్న సామాజిక కార్యక్రమాలకు చేయూతనిస్తున్నందుకు గర్వకారణంగా ఉందని మారపెల్లి భిక్షపతి అన్నారు. తలసేమియా వ్యాధి వల్ల చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు, గ్రామీణ, ఏజేన్సీ ప్రాంతాల్లో మెగా వైద్య శిబిరాలు, కంటిచూపు లేని వారి కోసం ఇప్పటికి వేలాది మందికి ఉచిత శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందన్నారు. ఆలయ ఫౌండేషన్‌కు రాజయ్య కుటుంబం, ధర్మారం గ్రామస్తులు చేతులెత్తి మొక్కారు.

## ఎర్రజెండా భూ పోరాటాలతోనే పేదలకు భూములు

### -- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ ఉంటుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం కమలాపూర్ లో కమ్యూనిటీ హాల్ లో గ్రామ శాఖ సిపిఐ మహాసభ జక్కు రాజు గౌడ్ అధ్యక్షత జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరైన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు సిపిఐ ఎర్రజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సిపిఐ ఆవిర్భావం జరిగి వందేళ్ల పూర్తి కావస్తున్నదని, ఈ వందేళ్లలో అనేక త్యాగాలు చేసిందని అన్నారు. జాతీయ స్థాయిలో భూపోరాటానికి పిలుపునిచ్చి దేశంలో భూ సంస్కరణల అమలుకు సిపిఐ కారణమైందని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడింది సిపిఐ అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని పంచిందన్నారు. పేదలకు భూములు పంచింది ఎర్రజెండా తప్ప ఏ ప్రభుత్వాలు చేయలేదని అన్నారు. దేశంలో సిపిఐ, ఆర్ఎస్ఎస్ ఒక్కసారే పుట్టినా ఆర్ఎస్ఎస్ మతం పేరుతో విభజన రాజకీయాలు నేర్పిందని, సిపిఐ గౌరవ ప్రథమైన రాజకీయాలు చేసిందని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలు కలుషితం అయ్యాయని, అన్ని పార్టీలు అవినీతి, కుంబకోణాలలో మునిగిపోతున్నాయని అన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి దేశ ప్రజలను మోసం చేసిన మోదీ సర్కార్, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండల కార్యదర్శి నకిర్త ఓదేలు, నాయకులు ధర్మల రామ్మూర్తి, నెట్టెం నారాయణ, బొజ్జం లక్ష్మి, జేరిపోతుల శిరీష, గోలి మహేందర్, మాట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## మహనీయుల స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### -- చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

మహనీయుల స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలో ఏఐసిసి, పిసిసి పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం మల్లాపూర్, మన్వాడ, కొత్తపేట గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఎమ్మెల్యే కి మూడు



గ్రామాల ప్రజలు, మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. సుమారు 200 బైక్ లతో కొత్తపేట గ్రామం నుండి మల్లాపూర్ గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణ ధ్యేయంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు రాజ్యాంగం కు వ్యతిరేకంగా ఉంటున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి పేదలకు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ మన ప్రజా ప్రభుత్వం చాలా సంతోషపడే విషయం అని, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం, విద్యుత్ 200 యూనిట్ల లోపు వస్తున్న ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ పాలక వర్గం, మాజీ ప్రజా ప్రతినిధులు, మల్లాపూర్, మన్వాడ, కొత్తపేట గ్రామాల నాయకులు, మహిళలు, యువకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పై అవగాహన ఉండాలి

### -- సిడిపిఓ సుగుణ

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పై అవగాహన ఉండాలని సిడిపిఓ సుగుణ అన్నారు. హుజూరాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం పోషణ్ పక్వాడా, ప్రీ స్కూల్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ సిడిపిఓ సుగుణ మాట్లాడు తూ బిడ్డ తల్లి కడుపులో పడినప్పటికి మొదలుకొని బిడ్డ పుట్టి రెండవ పుట్టినరోజు నిండే వరకు మొదటి 1000 రోజులు జీవితంలో అతి ముఖ్యమైనదని, గర్భిణి అయినప్పటి నుండి అందుబాటులో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, పాలు, ఎగ్స్, పండ్లు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని, బిడ్డ పుట్టిన అరగంట లోపే ముర్రుపాలు పట్టి ఇవ్వాలని, బిడ్డకు ఆరు నెలలు నిండగానే తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలుపెట్టాలని అన్నారు. బిడ్డ వయసు పెరుగుతున్న కొద్ది ఆహారం మోతాదు పెంచుతూ రెండు సంవత్సరములు వచ్చే వరకు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. డిసిపిఓ పర్విన్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, వాటి వల్ల జరిగే నష్టాలు తెలుసుకోవాలని అన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రాజశ్రీ, పంచాయితీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ నాగరాజు, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ సంపత్, రమేష్, రోహిణి, అంగన్ వాడి టీచర్ సుజాత, మమత, శిరీష ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



## విద్యార్థులు నైపుణ్యాన్ని పొంది ఉద్యోగ అవకాశాలు సాధించాలి

### -- ఏసిపి శ్రీనివాస్ జీ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

తల్లిదండ్రుల అభిలాషను గుర్తించి మంచి నైపుణ్యాన్ని పొంది ఉద్యోగ అవకాశాలు సాధించాలని హుజూరాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. గురువారం హుజూరాబాద్ మండలం సింగాపూర్ లోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థి ఉత్సవం " విబ్జిఆర్ - 2025 " ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది డిగ్రీ కోర్సు అని అన్నారు. విద్యార్థులు తాము




ఎంచుకున్న బ్రాంచ్ లో అత్యున్నత ప్రతిభ కనబరచాలని, అలాగే నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. విద్యార్థులు డ్రగ్స్, మద్యపానం, ధూమపానం, బెట్టింగ్స్, రైడింగ్స్, సైబర్ నేరాలు వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డిగ్రీలో మూడు సంవత్సరాలు కష్టపడితే భవిష్యత్తు అందంగా తీర్చిదిద్దుకుంటారని, లేకుంటే భవిష్యత్తు అంధకారం అయ్యే అవకాశం ఉందని అన్నారు. సిఐ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదగాలంటే క్రమశిక్షణ ముఖ్యమని, ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని అన్నారు. అకాడమిక్ అడ్వైజర్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ షమిత మాట్లాడుతూ డిగ్రీ చదివిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ రంగాల్లో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ సాధించవచ్చని అన్నారు. సింగాపూర్ విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో రాబోయే కాలంలో సివిల్స్ శిక్షణ కూడా ఇస్తామని, దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ కళాశాలలో లేని సౌకర్యాలు విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉన్నాయని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసే కార్యక్రమాలు ప్రతినిత్యం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో డిగ్రీ విద్య ఉండాలనే లక్ష్యంతో సేవా భావంతో విఎస్ఆర్ డిగ్రీ కళాశాలను 20 ఏళ్లుగా తమ స్వగ్రామం సింగాపూర్ లో నిర్వహిస్తున్నామని వివరించారు. తన కళాశాల 20 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని, విద్యార్థులు అత్యున్నత స్థానాల్లో స్థిరపడడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమకుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి సెంటర్ - I లో ప్రీ స్కూల్ మేళా

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల జమ్మికుంట మండలంలోని మడిపల్లి అంగన్ వాడి సెంటర్ - 1 లో ఏప్రిల్ మాసం సందర్భంగా సంవత్సరంలో మొత్తం అంగన్ వాడి



సెంటర్ నందు జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాలు ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల మానసిక, శారీరక నైపుణ్యాలను ప్రదర్శింపజేసి ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ ఇంగ్లీష్ మీడియం విద్యను బోధిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతామని అవగాహన కల్పించారు. పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల అభివృద్ధి నివేదిక కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శిరీష, అంగన్ వాడి టీచర్లు భోగ కరుణ, నమిండ్ల కవిత, గంగారపు తిరుపతమ్మ, అంగన్ వాడి ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములపేట మాజీ సర్పంచ్ మృతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం శ్రీరాముల పేట గ్రామ మాజీ సర్పంచ్ కుర్మిండ్ల రాజయ్య గురువారం మృతి చెందాడు. మృతుడు 1990 నుండి 95 వ సంవత్సరంలో సర్పంచ్ గా పనిచేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు.

## ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఏర్పాటు

**కోరుట్ల, ప్రభాతవార్త:**

సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమం సమగ్ర ఎన్నారై పాలసీపై అధ్యయనం చేయడానికి అడ్వైజరీ కమిటీని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం జీవో విడుదల చేశారు. రెండు సంవత్సరాల కాల పరిమితి గల ఈ కమిటీ కి చైర్మన్ గా ఇండియన్ పారిస్ సర్వీసెస్ రిటైర్డ్ అధికారి అంబాసిడర్ డాక్టర్ బి.ఎం వినోద్ కుమార్ వైస్ చైర్మన్ గా గల్ఫ్ వలసల నిపుణులు మంద భీమ్ రెడ్డిలను నియమించారు. జీఏడి ప్రోటోకాల్ ఎన్నారై విభాగానికి చెందిన జాయింట్ సెక్రెటరీ స్థాయి ఐఏఎస్ అధికారి ఎస్ వెంకటేశ్వరరావు కమిటీకి మెంబెర్గా సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. ఇట్టి కమిటీలో సభ్యులుగా మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్, చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, నిజామాబాద్ రూరల్ సాధన సభ్యులు డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ లను నియమించారు. గల్ఫ్ వలసల పై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగిన ప్రవాసి కార్మిక నాయకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి డాక్టర్ లిజీ జోసెఫ్ చెన్నమనేని శ్రీనివాసరావు కొట్టాల సత్యనారాయణ గౌడ్ గుగ్గిళ్ళ రవి గౌడ్ నంగి దేవేందర్ రెడ్డి స్వదేశీ పరికిపండ్ల లను కమిటీ సభ్యులుగా నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ నేపథ్యంలో గత సంవత్సరం ఏప్రిల్ 16న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ తాజ్ దక్కన్ లో గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది గల్ఫ్ తదితర గమ్యస్థాన దేశాలలోని ఆల్ఫాదాయ తెలంగాణ వలస కార్మికులకు ఆయా దేశాలలో లభిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. దేశంలోని కేరళా పంజాబ్ కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ బీహార్ ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో గల్ఫ్ కార్మికులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలను ఈ కమిటీ అధ్యయనం చేస్తుంది. ప్రవాసి కార్మికుల సమస్యలను అర్థం చేసుకోవడానికి పరిష్కారాలను కనుగొనడానికి ఈ కమిటీ గల్ఫ్ దేశాలను కూడా సందర్శిస్తుందని, ఈ కమిటీ ఇచ్చే నివేదికల ఆధారంగా సమగ్ర ప్రవాస భారతీయుల విధానం (ఎన్నారై పాలసీ) రూపకల్పనతో పాటు తెలంగాణ గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు గల్ఫ్ తదితర దేశాల్లోని తెలంగాణ ప్రవాసి కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

## విద్యార్థులు సోదర భావాన్ని అలవార్చుకోవాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**

ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ లో భాగంగా కోరుట్ల మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ లో భాగంగా మండలంలోని వివిధ కాంప్లెక్స్ పాఠశాలలు జిల్లా పరిషత్ బాలికలు కోరుట్ల, జిల్లా పరిషత్ మోహనరావుపేట, ప్రభుత్వ పాఠశాల కోరుట్లలను సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థుల మధ్య పరస్పర అవగాహనా, సోదర భావం మరియు ఉన్నత పాఠశాలలో వనరులు, ఐఎఫ్ పి ప్యానెల్స్, ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ వాటిని చూసి సంతృప్తి ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం , కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. ఆనందరావు,నల్ల భూమయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు బి. సుమలత, ప్రధానోపాధ్యాయులు నాగుల నరహరి, ఫార్జానాబేగం, పోగుల అంజయ్య, ఉదయరూప, వాజీద్, అజం సి. ఆర్పీలు పి. గంగాధర్,తి. దేవేందర్, తి. జ్యోతి, ।. మన్విత లు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**కోరుట్ల, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా గురువారం రోజున కోరుట్ల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా నందు గ్యాస్ సిలిండర్, వంట పోయి తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి,కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీ ణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు లి. మహిపాల్ నాయక్, నాయకులు కుంచం శంకర్ , లీతి. ఇబ్రహీం, రజియా సుల్తానా, బాబురావు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి గెలుపే తథ్యం స్థానిక ఎన్నికల లక్ష్యంగా పనిచేయాలి

**బుగ్గారం ప్రభాతవార్త :**

ఆవిర్భావ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా బుగ్గారం మండల బిజెపి అధ్యక్షులు మెడవేణి శ్రీధర్ ఆధ్వర్యంలో బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం బుగ్గారం మండలంలోని సిరికొండ గ్రామంలో నిర్వహించారు ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అసెంబ్లీ కోకన్వీనర్ బండారి లక్ష్మణ్ మంచే రాజేష్ సమావేశంలో పాల్గొన్నారు వారు మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలో పడవేసిందన్నారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు ఉచిత హామీలతో అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన విధంగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఎన్నో విధాల అభివృద్ధి సంక్షేమ పథకాలను తామే చేస్తున్నట్టుగా గొప్పలు చెప్పుకుంటున్నారని ఇట్టి విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లవలసిన బాధ్యత ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తపై ఉందని సూచించారు వీధి దీపాల నుండి సన్న బియ్యం పథకం మొదలుకొని స్మశాన వాటిక ల వరకు కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయని గుర్తు చేశారు స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని సూచించారు, కార్యక్రమంలో నక్క పరమేష్, బండారు సత్తయ్య, చిట్ల సునీల్, కప్పల నరేష్, సంపత్ రావు, పంచిత ధర్మరాజు, మల్లేష్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, నక్కరాజు, ఆకుల రాజ్కుమార్, పల్లికొండ అనిల్, గడ్డం మహేష్, వర్కాపురం సతీష్, పేరుక తిరుపతి, మామిడాల నరేష్, తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ రమణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో గురువారం రాత్రి ఎమ్మెల్సీ రమణ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని పరామర్శించారు. మూడు రోజుల క్రితం జీవన్ రెడ్డి మామ కాలగిరి ముత్యం రెడ్డి స్వర్గస్తులు కాగా ఎమ్మెల్సీ రమణ , జీవన్ రెడ్డి నీ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## క్షణికావేశంలో పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:**

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన తాళ్ల తిరుపతి 47 సంవత్సరాలు గౌడ కులానికి చెందిన వ్యక్తి మద్యానికి బానిసై తాగడం మానలేకపోవడంతో క్షణికావేశంలో 06042025 రోజున పురుగుల మందు త్రాగడంతో చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం రోజున మరణించాడు మృతుని భార్య తాళ్ళ లత ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు దారులకు విజ్ఞప్తి

**దరఖాస్తు పత్రాలను ఈనెల 14 లోపు ఎంపీడీవో ఆఫీస్ లో సమర్పించాలి**

**ఎంపీడీవో లచ్చాలు**

**ప్రభాత వార్త – బీర్‌పూర్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసం ఇటీవల ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కోసం బీర్పూర్ మండలంలో చాలా మంది ఆశావాహులు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్నారు. రాజీవ్ యువ వికాసం పథక దరఖాస్తుదారులు ప్రతి ఒక్కరూ తమరు దరఖాస్తు చేసుకున్న పారంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను జతచేసి ఎంపీడీవో కార్యాలయంలో పరిశీలన నిమిత్తం సమర్పించాలని ఎంపీడీవో లచ్చాలు తెలిపారు. ఎవరైన రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకొని వారి ధృవపత్రాలను ఎంపీడీవో ఆఫీస్ లో సమర్పించకుంటే పరిశీలనకు అవకాశం ఉండదని అటువంటి వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు రాజు యువ వికాస్ కు అర్హులుగా పరిగణించబడరని కావున ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకున్న వారు కచ్చితంగా తమ తమ దరఖాస్తు పత్రాలను ఈనెల 14 వ తేదీ లోపు ఎంపీడీవో ఆఫీస్ లో అందజేయాలని సూచించారు. ఎంపీడీవో ఆఫీస్ లో అందజేసిన దరఖాస్తు దారులను మాత్రమే పరిగణలోకి తీసుకొని వారి పత్రాలను పరిశీలిస్తామని తెలిపారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు విశేష స్పందన

**చందుర్తి ఏప్రిల్ 10 ప్రభాతవార్త:**

చందుర్తి మండలంలో గురువారం నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర కార్యక్రమానికి విశేష స్పందన లభించింది, మండలంలో రామన్నపేట, తిమ్మాపూర్,ఆశీ రెడ్డి పల్లి గ్రామాల్లో గురువారం రోజున జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అంబేద్కర్, గాంధీ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ఇంచార్జి సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరి రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, మూడు గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన కాంగ్రెస్ పాదయాత్రకు భారీ స్పందన లభించింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, అంచచ రాంరెడ్డి, బానాల రవీందర్ రెడ్డి, కనకరాజు, ఇందూరి మధు, రాములు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు వికాస్ రావు

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో వేములవాడ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చేన్నమనేని వికాస్ రావు పాల్గొన్నారు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాములచే నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం మాజీ మండలాధ్యక్షులు జక్కుల తిరుపతి మండల ఉపాధ్యక్షులు నారాయణ కార్యదర్శి శ్రీనివాస్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నదాతలకు అండగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మూడు రోజులపాటు ఎస్సారెస్పీ నీటి విడుదలతో రైతన్నలలో ఆనందం**

**మూడు మండలాల అన్నదాతల హర్షం**

**చొప్పదండి/రామడుగు ప్రభాత వార్త:**

చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు చొప్పదండి మండలాల రైతులతోపాటు కొత్తపెల్లి మండలం రైతుల పక్షాన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అండగా నిలిచారు గత కొద్ది రోజుల కిందట రామడుగు మండలంలోని పలువురు రైతులు తమ పంటలు చేతికి అంద వచ్చాయని చివరిగా ఒక్కసారి నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు ఈ సందర్భంగాఆయన తక్షణమే స్పందించి ఎస్సారెస్పీ ఉన్నత అధికారులతో మాట్లాడి రైతులకి తప్పకుండా నీటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు దీంతో ఎస్సారెస్పీ అధికారులు బుధవారం రోజున ఎస్సారెస్పీ నీటిని విడుదల చేశారు దీని వలన రామడుగు చొప్పదండి కొత్తపెల్లి మండలాల రైతులకు లబ్ధి చేకూరాలని ఉంది చేతికి అందవచ్చే పంటలు నీరు లేకుండే అన్నదాతకు తీవ్ర నష్టం వాటిల్లేదు దీనివలన రైతులలో ఆనందం వెల్లి విరుస్తుంది రామడుగు మండల పరిధిలోని కొక్కరకుంట ఎస్సారెస్పీ కెనాల్ వద్ద పలువురు నీటి విడుదలను చూసి ఎమ్మెల్యే కు ఫోన్ చేసి మాట్లాడి కృతజ్ఞతలు తెలిపారు రామడుగు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ రైతులతో ఎమ్మెల్యేకు మాట్లాడించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాతలకు ఎలాంటి కష్టం ఉన్న తానున్నానని రైతులకు భరోసా కల్పించారు ఈ సందర్భంగా పలు రైతులు హర్షం వ్యక్తం చేశారు



## చిరు వ్యాపారులు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం

**బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి బిజెపి ఆధ్వర్యంలో విస్తృతంగా గావ్ ఛలో... బస్తీ ఛలో**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

చిరు వ్యాపారులు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం అని, వీరిని బలంగా



నిలబెట్టేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. బిజెపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గంలో బిజెపి నాయకులు విస్తృతంగా గావ్ ఛలో... బస్తీ ఛలో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డికి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి స్వాగతం పలికి, శాలువా కప్పి సన్మానించారు. ముందుగా జనగామ శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి, అనంతరం గుడి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 9వ డివిజన్ పరిధిలోని పలువురు లబ్ధి దారుల ఇండ్లకు వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ అందజేస్తున్న పథకాలను గూర్చి వివరించారు. అనంతరం ర్యాలీగా బిజెపి కార్యకర్తలతో కలిసి వెళ్ళి అంగన్‌వాడీ స్కూల్‌ను సందర్శించారు. తదనంతరం బూత్ సమావేశం నిర్వహించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఆ తరువాత మార్కెట్ పరిధిలోని చిరు వ్యాపారులు, దినసరి కూలీలు, పండ్లు, కూరగాయలు, టీ స్టాళ్లు, గుడిసె వ్యాపారులను వ్యక్తిగతంగా కలుసుకుని వారి జీవన పరిస్థితులు, వాణిజ్య సమస్యలపై జిల్లా అధ్యక్షులు వివరంగా అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులు చెప్పిన సమస్యల్లో ప్రధానంగా పన్నుల భారం, గుర్తింపు లేకపోవడం, మౌలిక వసతుల ప్రభావం, ప్రస్తుత ప్రభుత్వ నిరక్ష ్యం వంటి అంశాలు వ్యాపారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, మిట్టపెల్లి సతీష్ కుమార్, బోడకుంటి సుభాష్, సీనియర్ నాయకులు కోమల్ల మహేష్, పిడుగు కృష్ణ, జక్కుల నరహరి, తోట కుమారస్వామి, గోగుల రవీందర్ రెడ్డి, తడకొండ నరసయ్య, సిలివేరు అంజి, ఇరుగురాల శివకుమార్, అందే రాజకుమార్, పంగ రవి, అపర్ణ, హర్ష బూడిద, గాండ్ల శివకృష్ణ, సంజీవ్, కార్యక్రమ కన్వీనర్ మామిడి వీరేశం, కో కన్వీనర్ బియాల మహేందర్, గుండబోయిన గట్టయ్య, రేగొండ సంతోష్, కథసి శంకర్, రాకేష్, సాయిపవన్, గౌరవ్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమాలకు విరాళాలిచ్చి అండగా నిలవాలి

**ఎస్‌సిఇయు ఆర్జీ 1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో నేటికీ ఇంకా అక్కడక్కడ వరిశ్రమలలో, విద్యాసంస్థలలో, పని ప్రదేశాలలో చాప కింద నీరులా కుల వివక్ష కొనసాగుతున్నదని, దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ ఉద్యోగస్తులు వివక్షతో దాడులకు గురవుతూనే ఉన్నారని, ఈ నేపథ్యంలో సామాజిక ఉద్యమాలకు విరాళాలిచ్చి అండగా నిలవాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్జీ 1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి అన్నారు. సామాజిక ఉద్యమాలను బలపరిచేందుకు సింగరేణి ఆర్జీ 1 జిడికె 1, 3వ ఇంక్లయిన్ ఉద్యోగస్తుల నుంచి సిఐటియు ఫిట్ కమిటీ బృందం ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమ నిధిని నాయకులు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వతంత్ర అనంతరం కూడా పట్టణ ప్రాంతాలలో దళిత ఉద్యోగ, కార్మికులకు ఇల్లు అద్దెకు ఇవ్వకపోవడం శోచనీయమని, దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని ప్రాంతాలు, హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులకు మధ్యాహ్నం భోజనం వంట చేస్తే అగ్రవర్ణ విద్యార్థులు తినకపోవడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని, కుల వివక్ష, అంటరానితనం, కుల దురహంకార హత్యలు, సాంఘిక బహిష్కరణ నిత్యం జరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితులలో సిఐటియు పిలుపు మేరకు కార్మికుల ఆర్థిక విషయాలతోపాటు సామాజిక అంశాలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేదరి సారయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, పిట్ సెక్రటరీ దాసరి సురేష్, ఈదుల సాగర్, పెద్దపల్లి శశికిరణ్, అజయ్ కుమార్ తదితరులున్నారు.

## బియ్యం అందజేత, అన్నదానం

**గోదావరిఖని, ప్రభాతవార్త.:**

ఎన్టీపీసీ సాయి సేవా సమితికి యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముచకుర్తి రమేష్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ బిసి సెల్ సెక్రటరీ మామిడాల రాజేశం, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల సురేష్, జూల అవినాష్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా చేతుల మీదుగా 25 కిలోల బియ్యం అందజేసి, అన్నదానం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి మల్లేష్, 2వ డివిజన్ అధ్యక్షుడు మడిపల్లి మల్లేష్, యువజన కాంగ్రెస్ ఎన్టీపీసీ అధ్యక్షుడు అనిల్, ఎన్ఎస్‌యుఐ ఎన్టీపీసీ అధ్యక్షుడు కోట శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు ఇందారపు సాయి కుమార్, పసుల శ్రావణ్, రాము, బూడిద సతీష్, 3వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత తదితరులున్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో అంతర్గాం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశానికి అచ్చే దిన్ అయేగా అన్నాడని, కానీ పేదలు సచ్చే విధంగా నిత్యవసర వస్తువుల ధరలను నిరంతరం పెంచుతున్నాడని, వంట గ్యాస్ ధరను ఏకంగా 50 రూపాయలు పెంచడంతో పేదలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెండ్యాల రమేష్, గొల్లపల్లి చంద్రన్న, కోడిపుంజుల లక్షి ్మ, కట్ట తేజేశ్వర్, తీగుట్ల రాములు, మార్త రాధక్క, రాజన్న, మల్లన్న, శంకరన్న తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే పరామర్శ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్ ప్రెసిడెంట్ రియాజ్ అత్తమ్మ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ గురువారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వెద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అమ్మపరివార్‌లో అన్నదానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరిఖనిలోని అమ్మపరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన వెంకటేష్ జన్మదినం సందర్భంగా కూతురు బూర్ల స్పందన ప్రశాంత్ గురువారం అన్నదానం నిర్వహించారు. అనంతరం మంతెన వెంకటేష్ జన్మదిన కేక్ కట్ చేయించి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిసుతారి లక్ష ్మణ్ మంతెన వెంకటేష్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయిని మల్లేష్ యాదవ్, ఉప్పులేటి పర్వతాలు, వెంకటేష్, శ్రీనాగ్, విజయ్, మారుతి, సాయి, అరవింద్, మణిశ్వర్, మనోజ్ తదితరులున్నారు.

## చౌలమద్దిలో పోషణ పక్షం సమావేశం

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

మండలం లోని చౌలమద్ది గ్రామంలో పోషణ పక్షంలో భాగంగా ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ,ఐకెపి, అధికారుల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో గురువారం సమావేశంలో నిర్వహించినట్లు సూపర్వైజర్ షమ్మీ సుల్తానా తెలిపారు.కార్యక్రమలో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు సమతుల ఆహారాన్ని తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది,హెల్త్ సిబ్బంది అరవింద్,ఏఎన్ఎం సుజాత,అంగన్వాడీ టీచర్లు దీప, కవిత,ఆశ కార్యకర్తలు లక్షీ ్మ,సత్యగంగు,ఐకెపి సిబ్బంది సురేష్ , పవిత్ర,హరిత,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డి.ఎం

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

మెటుపల్లి పరిసర ప్రాంత ప్రయాణీకులకు, మల్లాపూర్,ఇబ్రహీంపట్నం మండలాల పరిధిలో గల ప్రయాణికులకు నేడు డయల్ యువర్ డి.ఎం.ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించబడునని డిపో మేనేజర్ దేవరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మెట్పల్లి ఆర్టీసీ డిపో పరిదిలో గల ప్రయాణికులందరూ ఈకార్యక్రమంలో పాల్గొని, మీ యొక్క సమస్యలను తెలుపాలని, డిపో అభివృద్ధికి మీ సలహాలు, సూచనలు అందించాలని కోరారు.ఈ క్రింది ఫోన్ నెంబర్ కు 9959225927 సాయంత్రం 4.00. నుండి 5.00 గంటల వరకు మాత్రమేనని డిఎం తెలిపారు.

## ప్రమోషన్స్‌కై సెలెక్షన్ టెస్ట్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

. సింగరేణి ఆర్జీ 3 విటిసిలో రామగుండం రీజియన్‌కు సంబంధించిన ఈపి ఆపరేటర్స్ క్యాటగిరి బి నుంచి ఎ ప్రమోషన్స్ కోసం సెలెక్షన్ టెస్ట్‌ను గురువారం నిర్వహించినట్లు ఆర్జీ 1 అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు 56 మంది ఈపి ఆపరేటర్స్ పాల్గొన్నారు. ఈ పరీక్షలు కమిటీ అధికారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసిపి 1 పిఒ రాజశేఖర్, ఏరియా ఇంజనీర్ శేఖర్ బాబు, డిజిఎం ఉదయ్ భాస్కర్, డిజిఎం పర్సనల్ అనిల్ కుమార్, ఆర్జీ 2 పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

## తాజ్ రెస్టారెంట్ కు జరిమానా

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

.నాణ్యతలేని వస్తువులతో ఆహార పదార్థాలు తయారు చేస్తున్న గోదావరి ఖని మార్కండేయ కాలనీ లోని తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ !! ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులకు రామగుండం నగర పాలక సంస్థ గురువారం ఎనిమిది వేల రూపాయల జరిమానా విధించింది. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ లతో కూడిన బృందం ఈ తనిఖీలు నిర్వహించి నిర్వాహకుల నుండి జరిమానా వసూలు చేశారు.

## ఘనంగా చిన్న హనుమాన్ జయంతి

**శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రలో అధిక సంఖ్యలో భక్తులు.**

**ఓదెల ప్రభాతవార్త :**



ఓదెల మండల కేంద్రంలో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం సాయంత్రం చీకటి తోట హనుమాన్ గుడి నుండి శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రను హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభయాత్ర నిర్వహించినారు గ్రామంలో ప్రధాన రహదారుల వెంట హనుమాన్ భక్తులు, మహిళ భక్తులు కోలాటాల నృత్యాలతో ఆటపాటలతో శ్రీ వీర హనుమాన్ విజయాత్రను ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మాట్లాడుతూ చీకటి తోట హనుమాన్ గుడి ఆవరణలో సిసి రోడ్డు వేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను కోరగా సుమారు 3 లక్షల రూపాయల తో గురువారం చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా సిసి రోడ్డు వేయించినారు కోరగానే వెంటనే సిసి రోడ్డు వేయించిన ఎమ్మెల్యే కు హనుమాన్ భక్త బృందం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ శోభాయాత్రలో హనుమాన్ భక్తులతో పాటు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి గౌడ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పచిమట్ల శ్రీనివాస్ గౌడ్ రాపల్లి రాజయ్య రేగుల సదానందం పిట్టల నర్సింగ తీర్థాల కుమారస్వామి దాత రాకేష్ హిందు వాహిని మండల అధ్యక్షులు శాతల్ల కుమార్ వివిధ పార్టీల నాయకులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు గ్లూకోస్, ఫ్రూట్స్ అందజేత

**కోరుట్ల, ప్రభాతవార్త:**

సంయుక్త్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలోకోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ సంయుక్త్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాదయాత్రగా వెళ్తున్న హనుమాన్ ధీక్షపరులకి అరటి పండ్లు మరియు గ్లూకోస్ వాటర్ అందజేశారు. ఇలాంటి సమాజ సేవలో తాము ఎప్పుడూ ముందు ఉండి తమ యొక్క సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నామని యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శశి రిశ్వంత్, కౌశిక్, రాజేష్ ,వరుణ్, భీమ్రాజ్ పటేల్, మహీధర్, సుమంత్, సతీష్, ఆదర్శనగర్ కాలనీ సభ్యులు బురుగు రామస్వామి గౌడ్, ముత్యాల గంగాధర్, పడాల వెంకటేశ్వరరావు, తాళ్లపల్లి శ్రీనివాస్, స్కంద కాశీ వినోద్ కుమార్ ,ఆరేటి రాజేందర్ , ఉష కోల రాములు, చిలువేరి సాయికృష్ణ పాల్గొన్నారు

